# విలేకరులు కావలెను

చట్టం మీ చుట్టం

ప్రతి క్షణం ప్రజల పక్షం నిలబడే చట్టం మీ చుట్టం దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

9581419999



# చట్టం మీ చుట్టం

జాతీయ తెలుగు దిన పత్రిక

సంపుటి : 14 • సంచిక : 95 Simultaneously Published from Kurnool AP &TS, Bengaluru, Mumbai, Chennai, Kerala, Patna, Kolkata & Delhi శనివారం 18 ఏప్రిల్ 2026 • పేజీలు : 8 • వెల 2/-


## ప్రపంచానికి ఇరాన్ శుభవార్త

### హోర్ముజ్ జలసంధి తెరిచి ఉంటుందని ప్రకటన

### ఇరాన్ ప్రకటనతో భారీగా తగ్గిన ఆయిల్ ధరలు




**టెహ్రాన్,ఏప్రిల్17 (చట్టం న్యూస్) :** ప్రపంచానికి ఇరాన్ శుభవార్త అందించింది. ర్మూజ్ జలసంధిని తెరిచి ఉంచినట్లు ప్రకటించింది. ఇజ్రాయిల్, లెబనాన్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగినందున ఈ నిర్ణయం

మిగతా 2వ పేజీలో..

## వైసిపి రాజకీయ దురుద్దేశ విమర్శలు

### వాటిని పట్టించుకోమన్న అయ్యన్న పాత్రుడు



**అరకులోయ, ఏప్రిల్ 17 (చట్టం న్యూస్) :** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయలో వెలసిన శ్రీ శాంతామణి దేవి పండుగ వేడుకల్లో రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పాల్గొన్నారు. సకుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్న ఆయన, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలపై అయ్యన్నపాత్రుడు తనదైన శైలిలో స్పందించారు. రాష్ట్ర ఖజానా

మిగతా 2వ పేజీలో..

# మనస్సాక్షిగా మహిళా బిల్లుకు మద్దతు ఇవ్వండి

- మహిళా శక్తిని గౌరవించడానికి ఇదో పెద్ద అవకాశం
- మహిళలను గౌరవించేందుకు సమిష్టిగా కృషి చేద్దాం
- ఎంపిలంలకు ప్రధాని మోడీ పిలుపు



**న్యూఢిల్లీ,ఏప్రిల్17 (చట్టం న్యూస్) :** పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతివ్వాలని ఎంపీలకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. పార్లమెంట్ సభ్యులంతా తమ మనస్సాక్షికి అనుగుణంగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. దేశంలోని మహిళా శక్తిని గౌరవించడానికి ఇదో గొప్ప అవకాశమని ఆయన కొనియాడారు. మహిళలకు తగిన హక్కులను కల్పించడంలో అందరం సమష్టిగా చరిత్ర సృష్టించాలన్నారు. ఏకాభిప్రాయంతో ఈ సవరణను ఆమోదించాలని, దేశ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని ఎక్స్ వేదికగా ప్రధాని కోరారు. 'నేను ఎంపీలందరినీ కోరేది ఒక్కటే.. మీ ఇంట్లోని తల్లిని, సోదరిని, కుమార్తెను, భార్యను గుర్తుంచుకుని.. మీ మనస్సాక్షి చెప్పిందే వినండి. దేశ మహిళలకు సాధికారత కల్పించడం అనేది ఒక గొప్ప అవకాశం. వారికి కొత్త అవకాశాలను దూరం చేయకండి. ఈ సవరణ ఏకాభిప్రాయంతో ఆమోదం పొందితే.. దేశంలో మహిళా శక్తి మరింత బలోపేతమవుతుంది. ఫలితంగా.. దేశ ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. రండి.. ఈ రోజు మనమందరం కలిసి చరిత్ర సృష్టిద్దాం' అని మోదీ పిలుపునిచ్చారు. మహిళలకు వారి హక్కులు ఇచ్చేందుకు సమయం ఆసన్నమైందని అంతకముందు జరిగిన చర్చ సందర్భంగా మోదీ ప్రసంగించారు. నారీ శక్తి వందన్ అధినియమ్‌కు చేసిన సవరణలపై పార్లమెంటులో సవివరమైన, సుదీర్ఘ రీతిలో చర్చ జరుగుతోందన్నారు. ఇప్పటివరకు జరిగిన చర్చలో సదరు బిల్లుపై ఉన్న అపోహలను తొలగించామని, సభ్యుల సందేహాలన్నిం టినీ నివృతి చేశామని ఆయన తెలిపారు. ఇది చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్య అని, దశాబ్దాలుగా మహిళా రిజర్వేషన్‌ను రాజకీయం చేశారని, నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో మహిళలకు సరైన ప్రాతినిధ్యం కల్పించాల్సిన సమయం ఆసన్నమైందని స్పష్టం చేశారు. ఈ బిల్లు లోక్‌సభలో ఓటింగ్‌కు రానున్న నేపథ్యంలో ఎంపీలంతా సంపూర్ణ మద్దతు ప్రకటించాలని అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు మోదీ. సభ్యులు సున్నితంగా వ్యవహరించాలని, 'నారీ శక్తి' మనోభావాలను దెబ్బ తీయవద్దని కోరారు. నారీ శక్తి వందన్ అధినియమ్‌కు సవరణలు చేసే విషయంపై పార్లమెంట్‌లోచర్చ జరుగుతోంది. నిన్నరాత్రి ఒంటిగంట వరకు చర్చ నడిచింది. బిల్లుల విషయంలో ఉన్న అపోహలను తొలగించేలా

మిగతా 2వ పేజీలో..

## పేరు, ఫోటో వాడకుండా చూడండి

### ఢిల్లీ కోర్టులో అల్లు అర్జున్ కేసు



**న్యూఢిల్లీ,ఏప్రిల్17 (చట్టం న్యూస్) :** ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. అనుమతి లేకుండా ఆయన పేరు, ఫొటో, వాయిస్‌లను ఎవరూ వాడకూడదని కోరుతూ.. ఒక పిటీషన్ దాఖలు చేశారు. తన పేరు, ఫోటోలను ఉపయోగించుకుని పలు ఉత్పత్తులను విక్రయిస్తూ డబ్బు సంపాదించుకుంటూ తన ప్రతిష్ఠను దెబ్బతీసేలా చేస్తున్న వారికి ఈ కేసు వర్తిస్తుందని, తన వ్యక్తిత్వ హక్కుల పరిరక్షణ కోరుతూ


మిగతా 2వ పేజీలో..

## అనకాపల్లి జిల్లాలో అర్ధరాత్రి స్వల్ప భూప్రకంపనలు

**అనకాపల్లి,ఏప్రిల్17 (చట్టం న్యూస్) :** అనకాపల్లి జిల్లాలో అర్ధరాత్రి సమయంలో స్వల్ప భూప్రకంపనలు సంభవించాయి. గురువారం రాత్రి 12 గంటల 30 నిమిషాల సమయంలో కొన్ని సెకన్ల పాటు ఈ ప్రకంపనలు సంభవించినట్లు అనకాపల్లి ప్రజలు చెబుతున్నారు. దీంతో ఒక్కసారిగా ప్రజల్లో భయాందోళన ఏర్పడింది. అనకాపల్లి పట్టణం పరిసర ప్రాంతాలతో పాటు సమీప గ్రామాల్లో కూడా ప్రకంపనల ప్రభావం కనిపించినట్లు సమాచారం. ఇళ్లలోని కొన్ని సామాగ్రి స్వల్పంగా కదిలినట్లు స్థానికులు తెలిపారు. కొంతమంది నిద్రలో ఉండగానే మంచాలు, ఫర్నిచర్ స్వల్పంగా కంపించినట్లు చెప్పారు. ప్రకంపనలు తక్కువ స్థాయిలో ఉండటంతో ఎలాంటి ప్రాణ నష్టం లేదా ఆస్తి నష్టం జరగలేదని సమాచారం. అయితే అర్ధరాత్రి సమయంలో ఈ ఘటన చోటుచేసుకోవడంతో ప్రజలు ఇళ్ల బయటకు వచ్చి పరిస్థితిని గమనించారు. ఇప్పటివరకు ఈ భూప్రకంపనలపై అధికారికంగా ఎలాంటి నమోదు కాలేదని తెలుస్తోంది. భూకంప పరిశీలనా కేంద్రాల నుంచి కూడా ఇంకా స్పష్టమైన సమాచారం వెలువడాల్సి ఉంది. ఈ ఘటనపై అధికారులు వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం.

## పోలవరం పరిసరాల్లో పెద్దపులి సంచారం

### భయాందోళనలో ప్రాజెక్ట్ కార్మికులు



**పోలవరం,ఏప్రిల్17 (చట్టం న్యూస్) :** పశ్చిమ గోదావరి జిల్లాలోని ప్రతిష్టాత్మక పోలవరం ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాల్లో పెద్ద పులి సంచారం తీవ్ర కలకలం రేపుతోంది. ప్రాజెక్ట్ పనుల్లో నిమగ్నమైన కార్మికుల కంట ఈ పులి పడటంతో భయాందోళన నెలకొంది. పెద్ద పులిని నేరుగా చూసిన కార్మికులు

మిగతా 2వ పేజీలో..

# మహిళా సాధికారత కోసమే మా ప్రయత్నం

- ఉత్తర దక్షిణ పేరుతో బిభజన సరికాదు
- ఈ దేశంలో అన్ని ప్రాంతాల వారికి సమాన హక్కులు
- మహిళా బిల్లును వ్యతిరేకిస్తామని చెప్పడం సరికాదు
- మత ప్రాతిపదికన రిజర్వేషన్లు కుదరవు
- డీలిమిటేషన్‌తో ఎస్సీ,ఎస్టీ సీట్లు పెరుగతాయి
- వారి సీట్ల పెపును అడ్డుకోవడం సరికాదు
- లోక్‌సభలో చర్చకు సమాధానం ఇచ్చిన అమిత్ షా



**న్యూఢిల్లీ,ఏప్రిల్17 (చట్టం న్యూస్) :** లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై రెండ్రోజులుగా సుదీర్ఘ చర్చ జరిగింది. శుక్రవారం విపక్ష నేత రాహుల్ గాంధీ, తదితరులు మాట్లాడారు. సవరణ బిల్లును ఓడిస్తామని ప్రకటించారు. అనంతరం సభలో సాయంత్రం కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం ఇచ్చారు. మహిళా సాధికారత కోసమే ఈ బిల్లులను తీసుకొచ్చామని, వచ్చే ఎన్నికల్లో వీటిని అమలు చేసేలా ముందుకెళు_న్నామన్నారు. అయితే, ఇండి కూటమి సభ్యులు దీన్ని వ్యతిరేకించారని అన్నారు. మూడు బిల్లులపై సమగ్రంగా చర్చ జరిగింది. 130 మంది ఎంపీలు తమ అభిప్రాయాలు చెప్పారు. 56 మంది మహిళా ఎంపీలు మాట్లాడారు. మహిళా బిల్లును విపక్షాలు వ్యతిరేకించాయి. ప్రస్తుత లోక్‌సభ నియోజకవర్గాల జనాభాలో భారీ వ్యత్యాసం ఉంది. ఒకచోట 39లక్షల మంది ఓటర్లు ఉంటే మరోచోట 60 వేల మంది ఓటర్లు ఉన్నారు. ఒక ఎంపీ లక్షలాది మంది సమస్యలను ఎలా ఆలకించగలరని ఈ సందర్భంగా ప్రస్తావించారు. నియోజకవర్గాల ఓటర్ల సంఖ్యలో సమతుల్యతను సాధించేందుకు ప్రయత్నిస్తున్నాం. ఎంపీ తన నిధులు సమర్థంగా వినియోగించుకునేందుకు ఇది తోడ్పడుతుంది. అందుకే ఈ రాజ్యాంగ సవరణకు ఉపక్రమించామని అమిత్ షా పేర్కొన్నారు. మల్కాజ్‌గిరిలో దాదాపు 30లక్షల మందికి పైగా ఓటర్లు ఉండగా.. దిల్లీ, బెంగళూరు, గాజియాబాద్‌లో 20లక్షలకుపైగా ఓటర్లు ఉన్నారు. డీలిమిటేషన్ తర్వాత ఆయా చోట్ల రెండు సీట్లు వస్తాయి. దీనివల్ల సభ్యులకు, ప్రజలకు ప్రయోజనం చేకూరుతుంది. 1972లో ఇందిరా గాంధీ ప్రభుత్వం లోక్‌సభ సీట్లను 545కు పెంచింది. ఇన్నాళ్లపాటు సీట్లు సంఖ్య పెంచకుండా అడ్డుకున్న ఘనత వారిదే అని కాంగ్రెస్‌పై అమిత్ షా విరుచుకుపడ్డారు. కాలానికి అనుగుణంగా సీట్ల సంఖ్యలోనూ మార్పు రావాలని అన్నారు. ఉత్తరాది.. దక్షిణాది.. ఆ ప్రాంతం.. ఈ ప్రాంతం అంటూ విభజన రాజకీయాలు చేస్తున్నారు. దేశమంతా ఒక్కటే. ఉత్తర, దక్షిణ బేధాలు చూపి దేశాన్ని ముక్కలు చేస్తామంటే కుదరదు. దక్షిణమే కాదు.. కేంద్రపాలిత ప్రాంతాలకు సైతం దేశంపై అంతే అధికారం ఉంటుంది. ప్రాంతాలకు అతీతంగా ఈ సభలోని సభ్యులందరికీ సమాన అధికారం ఉంటుందని అమిత్ షా పేర్కొన్నారు. మహిళా బిల్లును, డీలిమిటేషన్ బిల్లును వేరు చేస్తారా? ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం 50శాతం పెంచుతారా? అని కాంగ్రెస్ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ ప్రశ్నించారు. దీనికి అమిత్ షా బదులిస్తూ.. 50శాతం పెంచుతూ సవరణ తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. గంట సమయం ఇస్తే బిల్లులో సవరణలు చేసుకొని వస్తామని.. బిల్లుకు మద్దతిస్తారేమో చెప్పాలని అమిత్ షా స్పష్టం చేశారు. కూటమి లక్ష్యంగా ఘాటైన విమర్శలు చేశారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పించే చారిత్రాత్మక నిర్ణయాన్ని 'ఇండి' కూటమి సభ్యులు వ్యతిరేకించడం విచారకరమని అమిత్ షా అన్నారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు మద్దతు ఇవ్వకుండా అడ్డుకోవడం ఎందుకని అమిత్ షా కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాల్ని ప్రశ్నించారు. ప్రస్తుతం ప్రవేశపెట్టిన మూడు బిల్లులకు మహిళా రిజర్వేషన్ల బిల్లుతో విడదీయలేని సంబంధం ఉందని ఆయన వివరించారు. ఈ ప్రక్రియ అంతా ఒక పద్ధతి ప్రకారం సాగుతోందని చెప్పారు. నియోజకవర్గాల పునర్విభజనను వ్యతిరేకించడం అంటే.. ఎస్సీ, ఎస్టీ సీట్ల పెంపును వ్యతిరేకించడమేనని అమిత్ షా అన్నారు. జనాభా ప్రాతిపదికన రిజర్వ్‌డ్ సీట్ల

మిగతా 2వ పేజీలో..

## 2023లోనే ఆమోదించిన బిల్లును అమలు చేయండి

- లేదా కొత్తగా మహిళా బిల్లును తీసుకుని రండి
- ప్రస్తుత బిల్లు మహిళా సాధికరత కోసం పెట్టింది కాదు
- ఆ ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం
- బీసీ, దళితులు, మైనార్టీలు, మహిళల పట్ల క్రూర చర్య
- చర్చలో మోడీ ఓ మెజీషియన్ అంటూ రాహుల్ తీవ్రంగా విమర్శలు

### రాహుల్ తీరుపై మండిపడ్డ స్పీకర్ బిర్లా..కేంద్రమంత్రులు



**న్యూఢిల్లీ,ఏప్రిల్17 (చట్టం న్యూస్) :** ఇప్పటికే 2023లోనే మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిందని, దానినే అమలు చేయాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

మిగతా 2వ పేజీలో..

# 30 లక్షలకు పైగా ధాన్యం సేకరణ చేపట్టండి

### కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్ వినతి

**న్యూఢిల్లీ,ఏప్రిల్17 (చట్టం న్యూస్) :** 2025-26 వానాకాలం, యాసంగి సీజన్లకు సంబంధించి 30 లక్షల మెట్రిక్ టన్నుల పార్ బాయిల్డ్ ధ్యానం సేకరించాలని కేంద్రమంత్రికి సిఎం రేవంత్, మంతంరి ఉత్తమ్ విజ్ఞప్తి చేశారు. అలాగే యాసంగి పంట 90 లక్షల మెట్రిక్ టన్నులు వస్తుందని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్ వివరించారు. ఈ ధాన్యం మొత్తం కొనుగోలు చేసి తెలంగాణ రైతాంగానికి అండగా నిలవాలని కోరారు. కేంద్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. కేంద్ర పౌరసరఫరాల శాఖ నుంచి రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులు, ఇతర అంశాలపై చర్చించారు. కేంద్ర మంత్రితో భేటీ అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. 'దేశంలోనే అత్యధికంగా తెలంగాణలో వరిధాన్యం ఉత్పత్తి జరుగుతోంది. ఈ రబీ సీజన్‌లో 90 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రైతుల నుంచి కొనుగోలు చేయబోతున్నాం. వరి ధాన్యం రైతుల నుంచి కొనుగోలు చేసిన 48 గంటల్లోనే మద్దతు ధర డబ్బులు వారి ఖాతాల్లో వేస్తున్నాం. ఈ రబీ సీజన్‌లో 30 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సీఐ ద్వారా తీసుకోవాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశాం. కేంద్రం నుంచి తెలంగాణకు రూ.1,400 కోట్లు రావాల్సి ఉంది. పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఆ నిధులను విడుదల చేయాలని కోరాం. కేంద్రం పోషకాహార పంపిణీ పథకాన్ని

మిగతా 2వ పేజీలో..



## బిజెపి ఎంపిలకు విప్ జారీ

### ఢిల్లీలోనే ఉండాలని ఆదేశం

**న్యూఢిల్లీ,ఏప్రిల్17 :** పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ బిల్లుపై కౌంటింగ్ సందర్భంగా బీజేపీ ఎంపీలకు మూడు లైన్ల విప్ జారీ చేసింది పార్టీ అధిష్ఠానం. ఎంపీలంతా తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించింది. ఈ విప్ ద్వారా బెంగాల్, తమిళనాడు ఎన్నికల ప్రచారంలో ఉన్న సభ్యులను కూడా ఢిల్లీకి రప్పించినట్టు తెలుస్తోంది. పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కీలక బిల్లుల ఆమోదం కోసం హైకమాండ్ అన్ని ఏర్పాట్లు చేసినట్టు సమాచారం. బీజేపీ ఎంపీలందరూ తప్పనిసరిగా పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలకు హాజరుకావాలని 'త్రీ-లైన్ విప్'లో పేర్కొంది హైకమాండ్. ప్రభుత్వం కొన్ని కీలకమైన బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదించే అవకాశం ఉన్నందున.. సభ్యులంతా సభకు హాజరై ప్రభుత్వానికి మద్దతు తెలపాలంది. కేంద్ర మంత్రులతో సహా ఎంపీలందరూ సభలోనే ఉండాలని, ఈ విషయంలో ఎవరికీ మినహాయింపు ఉండదని స్పష్టం చేసింది.

# మనస్సాక్షిగా మహిళా బిల్లుకు మద్దతు ఇవ్వండి

**మొదటి పేజి తరువాయి..**

ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. నాలుగు దశాబ్దాలుగా మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఎన్నో రాజకీయాలు జరిగాయి. దేశ జనాభాలో సగ భాగంగా ఉన్నవారు తమ హక్కులను పొందడానికి సమయం ఆసన్నమైంది. స్వాతంత్య్రం వచ్చిన ఇన్ని సంవత్సరాల తర్వాత కూడా నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో వారికి ప్రాతినిధ్యం లేకపోవడం సరికాదు. ఈ నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలకు నా విన్నపం ఒక్కటే. పూర్తి పరిశీలన తర్వాత మహిళా రిజర్వేషన్‌కు అనుకూలంగా నిర్ణయం తీసుకొని ఓటు వేయండి' అని ప్రధాని కోరారు. మహిళా శక్తికి సేవచేయడానికి, వారిని గౌరవించేందుకు ఇదొక అద్భుత అవకాశం. మహిళలకు కొత్త అవకాశాలను దూరం చేయొద్దు. చరిత్ర సృష్టించేందుకు ఈ రోజు మనమంతా ఏకమవుదాం' అని 'ఎక్స్'లో పిలుపునిచ్చారు.

# వైసిపి రాజకీయ దురుద్దేశ విమర్శలు

**మొదటి పేజి తరువాయి..**

మొత్తాన్ని కేవలం అమరావతిపైనే ఖర్చు చేస్తున్నారని వైసీపీ చేస్తున్న విమర్శలను స్పీకర్ తోసిపుచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ సంపూర్ణ సహకారంతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారు. అందరి సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టడమే ప్రభుత్వ లక్ష్యం. ఇలాంటి పవిత్రమైన పుణ్యక్షేత్రంలో వైసీపీ నేతల గురించి మాట్లాడటం ఇష్టం లేదు. వారి గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. రాజకీయ దురుద్దేశంతో చేస్తున్న విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం లేదు' అని అన్నారు.

# పేరు, ఫోటో వాడకుండా చూడండి

**మొదటి పేజి తరువాయి..**

ఢిల్లీ హైకోర్టులో అల్లు అర్జున్ దావా వేశారు. శుక్రవారం జస్టిస్ తుషార్ రావు కమిటీ నేతృత్వంలో ఈ కేసు విచారణకు రానుంది. ఇదే అంశంలో ఇప్పటికే చిరంజీవి , మోహన్ లాల్ , నాగార్జున, జూనియర్ ఎన్టీఆర్, పవన్ కల్యాణ్, ఐశ్వర్య రాయ్, తదితరులు తమ వ్యక్తిత్వ హక్కులను కాపాడాలంటూ కోర్టును కోరిన సంగతి విదితమే. ఈ కేసులలో సినీ ప్రముఖల ప్రైవసీ హక్కులను రక్షించకపోతే వారికి సరిదిద్దలేని నష్టం జరుగుతుందని న్యాయస్థానం స్పష్టం చేస్తూ తీర్పు ఇచ్చింది.

# పోలవరం పరిసరాల్లో పెద్దపులి సంచారం

**మొదటి పేజి తరువాయి..**

ప్రాణభయంతో పరుగులు తీశారు. జనసంచారం ఉన్న ప్రాంతంలోకి పులి రావడంతో ఎప్పుడు ఎవరిపై దాడి చేస్తుందన్న భయంతో కార్మికులు పనులకు వెళ్లేందుకు భయపడుతున్నారు. ఈ సమాచారం అందగానే ప్రాజెక్ట్ అధికారులు, అటవీ శాఖ అప్రమత్తమయ్యారు. రంగంలోకి దిగిన అటవీ శాఖ అధికారులు పులి మెడలో 'రేడియో కాలర్' ఉండటాన్ని గుర్తించారు. దీని సహాయంతో పులి ప్రస్తుతం ఎక్కడ ఉంది? ఏ దిశగా వెళ్తోంది? అనే అంశాలను శాటిలైట్ సిగ్నల్స్ ద్వారా ఎప్పటికప్పుడు ట్రాక్ చేస్తున్నారు. పెద్దపులికి మత్తుమందు ఇచ్చి బంధించేందుకు రాజమండ్రి నుంచి ప్రత్యేక అనస్థీషియా నిపుణుల బృందం పోలవరానికి చేరుకుంది. పులి సంచరించే అవకాశం ఉన్న మార్గాల్లో బోన్లను ఏర్పాటు చేయడంతో పాటు, అటవీ సిబ్బంది గస్తీని ముమ్మరం చేశారు. పులి సంచరిస్తున్న నేపథ్యంలో ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాల ప్రజలు, కార్మికులు ఒంటరిగా తిరగవద్దని, అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.

# 30 లక్షలకు పైగా ధాన్యం సేకరణ చేపట్టండి

**మొదటి పేజి తరువాయి..**

రద్దు చేసింది. ఇది సరైన విధానం కాదు' అని తెలిపారు. ఢిల్లీలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పర్యటన బిజీబిజీగా సాగుతోంది. డీలిమిటేషన్‌పై హైబ్రిడ్ మోడల్‌కు మద్దతు కూడగట్టేందుకు ఆయన ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ మేరకు దక్షిణాది రాష్ట్రాల వాదనను జాతీయస్థాయిలో వినిపించేందుకు కృషి చేస్తున్నారు. ప్రోరేటాకు వ్యతిరేకంగా దక్షిణాది ముఖ్యమంత్రులను రేవంత్ సమన్వయం చేస్తున్నారు. అదే సమయంలో పలువురు కేంద్రమంత్రులను రేవంత్ రెడ్డి కలుస్తున్నారు. తెలంగాణకు రావాల్సిన నిధులు, పథకాలపై చర్చిస్తున్నారు.

# తొలిసారి సీబీఎస్ఈ భోధనకు అనుమతి పొందిన తొర్రూరు ఆర్యభట్ట స్కూల్



**మహబూబాబాద్ జిల్లా తొర్రూరు,17 ఏప్రిల్ ( చట్టం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ఆర్యభట్ట స్కూల్ సిబిఎస్ఈ బోధనకు అధికారికంగా అనుమతి లభించిందని పాఠశాల కరస్పాండెంట్ మధుకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మధూకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ మేరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ నుండి ఈ పాఠశాలకు అప్లికేషన్ ను మంజూరు చేస్తూ గత రెండు రోజుల క్రితం సర్టిఫికెట్ జారీ అయిందన్నారు. ఈ పాఠశాలకు 3630662 అఫిలియేషన్ నంబర్ వచ్చిందన్నారు. ఈ పాఠశాలలో 9వ తరగతి వరకు సిబిఎస్ఈ పాఠ్యాంశాలను బోధిస్తుందని, ఇంగ్లీష్ మాధ్యమంలో బోధన ఉంటుందని తెలిపారు. తొర్రూరు ఆర్యభట్ట విద్యాసంస్థలో విద్యా ప్రమాణాలు పెంపొందించాలన్న ఉద్దేశంతో సీబీఎస్ఈ విధానంలో విద్యార్థులకు బోధన చేయడం జరుగుతుందన్నారు. తొర్రూరులో మా పాఠశాల సీబీఎస్ఈ అనుమతి లభించడంతో విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు దోహదపడుతుందన్నారు. పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలతో, ల్యాబ్ లు, క్రీడ మైదానాలు విశాలమైన తరగతి గదులు వంటి వసతులతో ఉన్నాయని, తగిన అర్హతలు గల బోధనా సిబ్బంది కూడా ఉన్నందువల్ల విద్యార్థులకు ఉన్నత స్థాయి విద్యను అందించేందుకు ఈ పాఠశాలల్లో సీబీఎస్ఈ బోధనకు అనుమతించాలని కోరగా అనుమతులు వచ్చినట్లు తెలిపారు. వచ్చే ఏడాది సీబీఎస్ఈ బోధన పదవ తరగతి వరకు ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నేలకుర్తి రోజా, వైస్ ప్రిన్సిపాల్ రామ్మూర్తి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 2023లోనే ఆమోదించిన బిల్లును అమలు చేయండి

**మొదటి పేజి తరువాయి..**

అన్నారు. ప్రస్తుతం ప్రతిపాదించిన బిల్లు మహిళల సాధికారత కోసం పెట్టింది కాదని విమర్శించారు. ఈ బిల్లు ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. అంతగా కావాలంటే పాత మహిళా రిజర్వేషన్ల బిల్లును రద్దు చేసి.. ఇప్పుడు కొత్తగా మళ్లీ తీసుకురావాలని కేంద్రానికి సూచించారు. లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై లోక్‌సభలో చర్చ సందర్భంగా రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. మహిళా బిల్లు ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం జరుగుతోంది. అంతగా కావాలంటే పాత బిల్లును రద్దు చేసి.. మళ్లీ తీసుకురండి. మేం ఎలాంటి అభ్యంతరాలు చెప్పకుండా మద్దతిస్తాం. బీసీ, దళితులు, మైనార్టీలు, మహిళల పట్ల ఈ బిల్లు క్షమించరానిది, క్రూరమైన చర్య. ఓబీసీ సోదరుల నుంచి అధికారం లాక్కునే ప్రయత్నం జరుగుతోందన్నారు. కులగణన ప్రారంభమైందని హోంమంత్రి అమిత్ షా చెప్పారు. ఇప్పుడు కులగణనతో సంబంధం లేకుండా డీలిమిటేషన్ ఎందుకు జరుగుతోందని, విపక్షాలన్నీ దీన్ని ఓడిస్తాయని రాహుల్ గాంధీ అన్నారు. న్యాయవ్యవస్థ, ప్రైవేటు రంగం వంటి కీలక రంగాల్లో ఓబీసీలు, దళితులు ఎక్కడున్నారు? దేశ అత్యున్నత బ్యూరోక్రసీలో వీరు ఎక్కడున్నారు? ఓబీసీలకు అధికారం, భాగస్వామ్యం ఇచ్చేందుకు భాజపా సిద్ధంగా లేదు. తన ప్రాబల్యం తగ్గిపోతోందన్న భయం ఆ పార్టీకి పట్టుకుంది. దక్షిణాది, ఈశాన్య, చిన్న రాష్ట్రాలను భాజపా గౌరవించడం లేదని రాహుల్ ధ్వజమెత్తారు. లోక్‌సభలో రాహుల్ ప్రసంగిస్తూ.. ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా మోదీని పరోక్షంగా ఇంద్రజాలికుడంటూ రాహుల్ వ్యాఖ్యానిం చడం సభలో గందరగోళానికి కారణమైంది. దీనిపై స్పీకర్ ఓం బిర్లా అభ్యంతరం వ్యక్తం చేయగా.. భాజపా సభ్యులు కూడా రాహుల్ తీరుపై మండిపడ్డారు. ప్రధాన మంత్రిని అవమానిస్తున్నారని, ఇందుకు రాహుల్ వెంటనే క్షమాపణ చెప్పాలని కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ద్వారా దేశంలో కులగణన డిమాండ్‌ను పక్కదారి పట్టించే ప్రయత్నం జరుగుతోందన్నారు. 'ఈ బిల్లు ఆమోదం పొందదని బీజేపీకి కూడా తెలుసు. వాళ్లంత తెలివతక్కువ వాళ్లు కాదు. ఈ బిల్లును విపక్షంలోని ప్రతి ఒక్కరూ వ్యతిరేకిస్తారని వాళ్లకు తెలుసు. అయినా ప్రధాని రెండు సందేశాలు పంపాలనుకున్నారు. ఇందులో మొదటిది.. దేశ ఎలక్టోరల్ మ్యాప్‌ను ఆయన మార్చాలనుకున్నారు. రెండవది.. తాను మహిళా పక్షపాతినని మరోసారి చాటిచెప్పాలని అనుకున్నారు. బాలాకోట్ మెజిషియన్, డీమోనిటైజేషన్ మెజియన్, సిందూర్ మెజిషియన్ అక్షస్మాత్తుగా పట్టుబడ్డారు' అని రాహుల్ వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రిని ఉద్దేశించి రాహుల్ చేసిన వ్యాఖ్యలపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రధానిపై అభ్యంతరకరమైన భాష వాడటాన్ని తప్పుపట్టారు. బాలాకోట్ దాడులు, ఆపరేషన్ సిందూర్ ప్రస్తావనతో దేశాన్ని, మిలటరీని అవమానపరుస్తున్నారని అన్నారు. దేశ ప్రధానమంత్రి గురించి విపక్ష నేత ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని, ఆ వ్యాఖ్యాలను రికార్డులను నుంచి తొలగించాలని స్పీకర్ ఓం బిర్లాను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కోరారు. అందుకు స్పీకర్ అంగీకరించారు.

# ప్రపంచానికి ఇరాన్ శుభవార్త

**మొదటి పేజి తరువాయి..**

తీసుకున్నట్లు ప్రకటించింది. ఇరాన్ ప్రకటనతో ప్రపంచవ్యాప్తంగా క్రూడాయిల్ ధరలు అమాంతంగా పడిపోయాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రపంచ రవాణాకు కీలకంగా మారిన హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్లు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ప్రకటించారు. కాల్పుల విరమణ ఒప్పంద కాలం ముగిసేవరకూ హోర్ముజ్ పూర్తిగా తెరిచి ఉంటుందని ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఇరాన్ తాజా ప్రకటనతో.. హోర్ముజ్ జలసంధిలో ఇకపై అన్ని వాణిజ్య నౌకలకు ప్రవేశం ఉంటుంది. అంతర్జాతీయ వాణిజ్య రవాణాకు కీలకమైన ఈ జలమార్గంలో వాణిజ్య నౌకల ప్రయాణాలకు మార్గం సుగమమైంది. ఇరాన్, ఇతర దేశాల మధ్య వాణిజ్య సంబంధాలపై ప్రభావం చూపే ఈ జలమార్గంపై.. కొన్ని నెలలుగా వివాదాలు కొనసాగుతున్నప్పటికీ, కాల్పుల విరమణ సమయం ముగిసేవరకూ.. యథావిధిగా వాణిజ్య రవాణా కొనసాగించవచ్చని ఇరాన్ స్పష్టం చేసింది. కాగా.. హోర్ముజ్ జలసంధి ద్వారా రోజుకు సుమారు 20 శాతం ప్రపంచ క్రూడాయిల్ సరఫరా అవుతుందన్న విషయం తెలిసిందే. కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నంత వరకు హర్మూజ్ జలసంధి తెరిచే ఉంటుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇజ్రాయెల్-లెబనాన్ మధ్య 10 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం ఈ విషయాన్ని స్వయంగా ప్రకటించారు. అమెరికా-ఇరాన్ మధ్య శాశ్వత శాంతి ఒప్పందం కుదిరేందుకు లెబనాన్-ఇజ్రాయెల్ కాల్పుల విరమణ అంగీకారం అంశం దోహదపడే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు హర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించిందని అమెరికా అధ్యక్షుడ డొనాల్డ్ ట్రంప్ కూడా తన ట్రూత్ సోషల్ ఖాతాలో పేర్కొన్నారు. దీంతో పూర్తిస్థాయిలో నౌకల రాకపోకలు కొనసాగను న్నాయని తెలిపారు. ఇరాన్ ప్రకటనతో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు ఒక్కసారిగా పతనం అయ్యాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 8 శాతం మేర క్షీణించి 90 డాలర్లకు చేరింది. డబ్ల్యూటీఐ మే నెల కాంట్రాక్ట్ 9.8 శాతం క్షీణించి బ్యారెల్ ధర 85 డాలర్లకు చేరువైంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇటీవల కాలంలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 100 డాలర్లు పైనే ట్రేడవుతూ వచ్చింది. క్రూడాయిల్ తగ్గుముఖం పట్టడం వల్ల దిగుమతులపై ఆధారపడే భారత్ వంటి దేశాలకు మేలు చేకూరుతుంది.

# మహిళా సాధికారత కోసమే మా ప్రయత్నం

**మొదటి పేజి తరువాయి..**



సంఖ్య పెరగాలంటే పునర్విభజన అనివార్యమని స్పష్టం చేశారు. ప్రస్తుతం వివిధ లోక్‌సభ నియోజకవర్గాల జనాభాలో తీవ్రమైన వ్యత్యాసాలు ఉన్నాయని, ప్రజాస్వామ్యబద్ధంగా అందరికీ సమాన ప్రాతినిధ్యం దక్కాలంటే పునర్విభజన అవసరమని అమిత్ షా నొక్కి చెప్పారు. వచ్చే సాధారణ ఎన్నికల

నాటికి మహిళా రిజర్వేషన్లు క్షేత్రస్థాయిలో అమలు చేసేలా మోదీ ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళ్తోందని అమిత్ షా ప్రకటించారు. సభలో ప్రస్తుతం 56 మంది మహిళా ఎంపీలు ఉండటం శుభపరిణామమని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్లకు విపక్షాలు వ్యతిరేకమనే విషయాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తప్పుపట్టారు. వారిది మహిళా వ్యతిరేక మైండ్‌సెంట్ అన్నారు. డీలిమిటేషన్‌పై విపక్షాలు ప్రభుత్వాన్ని నమ్మాలని అన్నారు. పార్లమెంటు సభ్యుల సంఖ్యను విస్తరించేందుకు, వచ్చే ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు అమలు చేసేందుకు ముందుకు వెళ్తున్నామని చెప్పారు. మూడు బిల్లులపై లోక్‌సభలో సమగ్రంగా చర్చ జరిగిందని, అన్ని పార్టీలు తమ వాదనలు వినిపించాయని, ఇండియా కూటమి సభ్యుల్లో చాలామంది మాట్లాడారని అన్నారు. రాజ్యాంగ సవరణ వల్ల దక్షిణ భారతదేశానికి ప్రాతినిధ్యం బలహీనమవుతుందనడంలో ఎంత మాత్రం నిజం లేదని అమిత్‌షా వివరించారు. బిల్లు ఆమోదం తర్వాత దక్షిణ భారతదేశానికి ప్రాతినిధ్యం వహించే సభ్యులు, శాతం రెండూ పెరుగుతాయని వివరించారు. ప్రస్తుతం 543 మంది లోక్‌సభ సభ్యుల్లో దక్షిణాదిన 129 మంది ఎంపీలు ఉన్నారని, అది 195కు పెరుగుతుందని చెప్పారు. పార్లమెంటులో దక్షిణాది ప్రాతినిధ్యం పెరగడం వల్ల బలమైన గొంతు వినిపించే అవకాశం ఉంటుందని వివరించారు.

# హెచ్ పి వి వాక్సినేషన్ పై అవగాహన నిర్వహించిన వైద్యాధికారి ప్రవీణ్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఎప్రిల్ 17,(చట్టం న్యూస్) :** హ్యూమన్ పాపిల్లోమా వైరస్ వ్యాప్తి ని ముందుగానే నివారించవచ్చని , దాని ద్వారా వచ్చే గర్భాశయ ముఖ ద్వార కాన్సర్ లను అరికట్టడం కోసం 14 సం. రాలు నిండిన ఆడపిల్లలు అందరూ ముందుజాగ్రత్తగా ఈ టీకాలు వేయించుకోవాలని ఉగ్గంపల్లి ప్రాథమిక వైద్యాధికారి ప్రవీణ్ అన్నారు. చిన్న గూడూరు మండల కేంద్రంలోని కస్తూర్బా విద్యాలయంలో శుక్రవారం ఆయన ఆధ్వర్యం లో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లో బాగంగా హెచ్ పి వి వాక్సినేషన్ గురించి బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 సం.రాలు నిండిన ఆడపిల్లలున్న ప్రతీ తల్లిదండ్రులు వారి పిల్లలకు తప్పనిసరిగా ఈ టీకా వేయించుకోవాలని ఇది పూర్తిగా సురక్షితమని, దీనివల్ల ఎలాంటి ప్రతికూల ప్రభావాలు ఉండవని ఈ టీకాల మీద వచ్చే వదంతులు నమ్మవద్దని, కేంద్ర ప్రభుత్వము ఉచితంగా అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో సిహెచ్ఓ వలియుద్దీన్, హెచ్ వి రాధాకుమారి,ఎం ఎల్ హెచ్ పి సుమలత, ఏ ఎన్ ఎం అనిత,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక ఇబ్బందులతో వృద్ధుడి ఆత్మహత్య



**బోయిన్ పల్లి మండలం / ఏప్రిల్ 17,( చట్టం న్యూస్) :** బోయినపల్లి మండల పరిధిలోని వరదవెల్లి గ్రామానికి చెందిన వల్లంపట్ల ఎల్లయ్య (71) కొత్తగా ఇల్లు నిర్మాణం చేయడం వల్ల అప్పులపాలై తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ జీవితం పట్ల విరక్తి చెంది తెల్లవారుజామున తన కొత్త ఇంటి మెట్ల వద్ద లుంగీతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయమై మృతుని కుమారుడు వల్లంపట్ల దుర్గయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతున్నట్లు బోయినపల్లి ఎస్ ఐ ఎన్. రమాకాంత్ తెలిపారు.

# పోషక పక్వాడ కార్యక్రమంలో భాగంగా ఆటల ఆదరిత అభ్యాస ప్రదర్శనలు.

### అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో



**పెగడపల్లి ఏప్రిల్ 17( చట్టం న్యూస్ ):** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల పరిధిలోని అయితుపల్లి గ్రామంలోని అంగన్వాడి మూడు , కేంద్రాలలో పోషక పక్వాడ భాగంగా ఆటల ఆధారిత వ్యసన ప్రదర్శనలు కథలు చెప్పడం, అభివృద్ధికి అభివృద్ధి కార్యక్రమాలు చిత్రపటాలు వాడకం పాటలు,కథలు పిల్లలు మాట్లాడడానికి తిరిగి సంభాషించడానికి తోడ్పాటు చేయడం జరిగినది. కార్యక్రమం అంగన్వాడీ టీచర్లు మిర్యాని ,నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఆయలు, పిల్లల తల్లిదండ్రు పాల్గొన్నారు.

# విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో రాపిడో పికప్ సౌకర్యం ప్రారంభించిన వాల్తేర్ డివిజన్






విశాఖపట్నం రైల్వే స్టేషన్‌కు చేరుకునే ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని, ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేర్ డివిజన్ ఒక వినూత్న చర్యగా స్టేషన్ పరిసరాల్లో ప్రత్యేక రాపిడో పికప్ బుకింగ్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసింది. ఈ చర్య ద్వారా ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు సౌకర్యవంతంగా, ఇబ్బందులు లేకుండా ప్రయాణం కొనసాగించగలరు.

ఈ రాపిడో పికప్ పాయింట్‌ను డివిజనల్ రైల్వే మేనేజర్ శ్రీ లలిత్ బోహ్రా గారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ శ్రీ కె. పవన్ కుమార్ గారు, డివిజనల్ కమర్షియల్ మేనేజర్ శ్రీమతి పూజా సింగ్ గారు, స్టేషన్ డైరెక్టర్ శ్రీ ఏ.ఎం. ఉబాలే గారు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

భారతదేశంలోని ప్రముఖ బైక్ టాక్సీ సేవలలో ఒకటైన రాపిడో సంస్థ 2018 నుండి విశాఖపట్నం నగరంలో సేవలు అందిస్తోంది. కొత్తగా ఏర్పాటు చేసిన ఈ పికప్ సౌకర్యం ద్వారా రోజుకు సుమారు 8,000 నుండి 10,000 మంది ప్రయాణికులు ప్రయోజనం పొందే అవకాశముంది. ఇది స్టేషన్ నుండి నగరంలోని వివిధ ప్రాంతాలకు సులభమైన లాస్ట్ మైల్ కనెక్టివిటీని అందిస్తుంది.

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన డివిజనల్ రైల్వే మేనేజర్ శ్రీ లలిత్ బోహ్రా గారు, ఇటీవల కాలంలో ప్రయాణికులు స్టేషన్ నుండి తమ ఇళ్లకు లేదా కార్యాలయాలకు వెళ్లేందుకు రైడ్ బుకింగ్ సమయంలో ఆలస్యాలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా రాపిడో సహా వివిధ ప్లాట్‌ఫారమ్‌లలో చూపిస్తున్న అంచనా సమయం (ETA) సరిగ్గా ఉండకపోవడం వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయని చెప్పారు. రైడర్లు ఇప్పటికే ప్రయాణంలో ఉండటం వల్ల 5 నిమిషాల జూరా చూపించినా, వాస్తవానికి ఎక్కువ సమయం పడుతున్నదని వివరించారు.

ఈ సమస్యలకు పరిష్కారంగా, వాల్తేర్ డివిజన్ నాన్-ఫేర్ రెవెన్యూ (NFR) విధానంలో భాగంగా ప్రత్యేక రాపిడో పికప్ పాయింట్‌ను ఏర్పాటు చేసింది. ఈ సౌకర్యం ద్వారా ప్రయాణికులు మరియు రాపిడో డ్రైవర్ల మధ్య సమన్వయం మెరుగుపడటంతో పాటు, వేచిచూడాల్సిన సమయం గణనీయంగా తగ్గుతుంది. ప్రయాణికులు స్టేషన్‌కు చేరుకున్న వెంటనే రైడ్ పొందే "సున్నా జూరా" సేవను అనుభవించగలరు.

ఇకపై ప్రయాణికుల భద్రత మరియు సౌకర్యం కూడా ప్రధాన ప్రాధాన్యతగా తీసుకున్నట్లు DRM గారు తెలిపారు. మహిళా ప్రయాణికుల కోసం మహిళా డ్రైవర్ల సౌకర్యం అందుబాటులో ఉండి, సురక్షిత ప్రయాణాన్ని నిర్ధారిస్తుంది. అలాగే వృద్ధులు మరియు ప్రత్యేక అవసరాలు ఉన్న ప్రయాణికులకు అనుభవజ్ఞులైన, ధృవీకరించిన డ్రైవర్లు సేవలు అందించనున్నారు

# బిజెపిని విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్, బిఆర్ఎస్ లకు లేదు..

- కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలే కారణం.
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్..



**పెగడపెల్లి, ఏప్రిల్ 17 (చట్టం న్యూస్) :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలోని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం,మాట్లాడుతూ కాంగ్రెస్ వైఖరి వల్ల భారతదేశానికి స్వాతంత్రం రావడానికి లక్షలాది మంది ప్రాణాలు అర్పించారని దానివల్ల భారతదేశం నుండి పాకిస్తాన్ మత ప్రాతిపదికన ఏర్పడిందని స్వాతంత్ర అనంతరం కాంగ్రెస్ పార్టీ వైఖరి వల్లనే 2009లో డిసెంబర్ మూడున సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా ఇచ్చిన తెలంగాణ హామీని విస్మరించడం వల్లనే తెలంగాణలో 1200 మంది బలిదానం చేసుకున్నారని వాజ్పేయి గారి నేతృత్వంలో మూడు రాష్ట్రాలు ఏర్పడితే ఒక్క రక్తం బొట్టు కూడా చిందలేదని ఎంపీ తేజస్వి సూర్య చెబితే దానికి కాంగ్రెస్ టీఆర్ఎస్ నాయకులు తేజస్వి సూర్య పై అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం విమర్శించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు ఇతర మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు కాంగ్రెస్ నాయకులకు ఏ మాత్రం సిగ్గు శరం ఉన్న ముందుగా కాంగ్రెస్ పార్టీలో ఉన్న పాకిస్తాన్ ప్రేమికులను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నీకు పాకిస్తాన్ శత్రువు అయితే నాకెందుకు శత్రువు కావాలని నేను పాకిస్తాన్ ను ప్రేమిస్తా అన్న ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ను మరియు ఇతర దేశాలకు వెళ్ళినప్పుడు భారతదేశం జిడిపి కంటే పాకిస్తాన్ జిడిపి చాలా గొప్పగా ఉందని ప్రశంసించి భారత్ పరువు తీసిన రాగుల్ బాబాను భారతదేశం గుండెకాయ అయినా భారత పార్లమెంటుకు ఎన్నికై ప్రమాణ స్వీకార అనంతరం జై పాలస్తీనా అన్న ప్రియాంకను పాకిస్తాన్ వెళ్ళితే సొంత ఇంటికి వెళ్లినట్లుందని వ్యాఖ్యానించిన రాహుల్ సలహాదారు శ్యామ్ పిట్రోడను ముందుగా కాంగ్రెస్ నుంచి బహిష్కరించిన తరువాతనే కాంగ్రెస్ నాయకులు మాట్లాడాలని అన్నారు. రాజ్యాంగాన్ని మరియు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అవమానించినట్టుగా భావిస్తున్న కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో 370 ఆర్టికల్ లేదని మైనార్టీ కమిషన్,వక్ఫ్ బోర్డ్ లేదని సోషలిజం సెక్యులరిజం అనే పదాలు లేవని భారత రాజ్యాంగాన్ని అత్యధిక సార్లు సవరించి అంబేద్కర్ ను అవమానించింది కాంగ్రెస్ పార్టీయేనని గుర్తెరగాలని అన్నారు. తెలంగాణ ఏర్పాటులో కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీల పాత్ర శూన్యం అని లేకుంటే 2009లోనే సోనియాగాంధీ జన్మదినం డిసెంబర్ 9 నాడు ప్రకటించిన తెలంగాణ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. అందువల్లనే 1200 మంది ప్రాణత్యాగం చేసుకున్నారని వాళ్ల త్యాగాల పునాదులపై కాంగ్రెస్, బిఆరేస్ పార్టీలు సౌధాలు నిర్మించుకున్నారని ఎద్దేవాచేశారు. తెలంగాణ చిన్నమ్మ సుష్మా స్వరాజ్ అప్పటి యూపీఏ ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం వల్లనే కాంగ్రెస్ పార్టీ బిల్లు ప్రవేశపెట్టిందని బిజెపి మద్దతు వలన తెలంగాణ కల సాకారమైందని అన్నారు. తెలంగాణ బిల్లు పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన రోజు బిఆర్ఎస్ పార్టీ ఎంపీల సంఖ్యాబలం ఎంతనో ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోవాలని అన్నారు. ఆ సమయంలో బిఆర్ఎస్ సంఖ్యాబలం పార్లమెంట్లో కేవలం రెండు మాత్రమేనని అందులో విజయశాంతి మాత్రమే బిల్లుకు మద్దతుగా ఓటేశారని అందులో కేసీఆర్ బిల్లుకు మద్దతుగా ఓటేయకుండా తెలంగాణ ద్రోహిగా మిగిలిపోయారు అన్న విషయం తెలుసుకోవాలని అన్నారు. మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణను అప్పుల తెలంగాణగా చేసిన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు బిజెపిని తేజస్వి సూర్యను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. వికసిత్ భారత్ లో భాగంగా దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న మహిళలకు 33శాతం రిజర్వేషన్ల విషయంలో మరియు నియోజకవర్గాల పునర్విభజనతో భారత్ ముక్త్ కాంగ్రెస్ కాబోతుందని భయపడి హడావుడి చేస్తున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమకారులపై తుపాకీ ఎక్కుపెట్టి ఉద్యమకారులను అవమానించి సోనియా గాంధీని బలిదేవత అని మాట్లాడిన రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసిన కాంగ్రెస్ నాయకులదే మిడి మిడి జ్ఞనం అని హేళన చేశారు.. ఈసమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శులు షేర్ అంజన్న తొడేటి గట్టయ్య తడగొండ శ్రీనివాస్ పుసాల శ్రీనివాస్ శ్రీరామ్ చారి తదితరులు పాల్గొన్నారు..

## అయితుపల్లి అంగన్వాడి రెండు, కేంద్రాలలో పోషక పక్వాడ భాగంగా పోషపదార్థాల పంపిణీ కార్యక్రమం.

**అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో**





**పెగడపల్లి ఏప్రిల్ 17( చట్టం న్యూస్ ):** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల పరిధిలోని అయితుపల్లి గ్రామంలోని అంగన్వాడి రెండు, కేంద్రాలలో పోషక పక్వాడ భాగంగా పోషక పదార్థాలు కోడిగుడ్లను పంపిణీ చేయడం జరిగినది కార్యక్రమం అంగన్వాడీ టీచర్లు అంజమ్మ,నిర్వహించారు. టీచర్లు మాట్లాడుతూ జంక్ ఫుడ్ ప్యాకేజీ ఫుడ్ వల్ల అనారోగ్య సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఆయలు, పిల్లల తల్లిదండ్రు పాల్గొన్నారు.

## టీజీఈ జేఏసీ ఉద్యోగులు సమస్యల పరిష్కారం కొరకు

### ఎమ్మార్వోకు వినతి అందజేత.



**పెగడపల్లి , ఏప్రిల్ 17(చట్టంన్యూస్ ):** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం కేంద్రంలోని టీజీ ఈ జేఏసీ ఉద్యోగ నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ జాయింట్ యాక్షన్ కమిటీ(టీజీఈ జేఏసీ)రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మండల కేంద్రంలోని భోజన విరామ సమయంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారి ప్రధాన నాలుగు డిమాండ్లతో కూడిన వినతిపత్రంను తహశీల్దార్ కు అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ..ఉద్యోగ, ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనియెడల భవిష్యత్తులో తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జేఏసీ నాయకులు నేదరి లక్ష్మణ్, అలుగు మునేందర్, లచ్చయ్య, ప్రవీణ్ రెడ్డి, వంశీకృష్ణ, శ్రీధర్, శ్రీనివాస్, శ్రావణ్ కుమార్, నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి ఆయా మృతి



**రాయికల్ ఏప్రిల్ 17 చట్టం :** మండలంలోని ఇటిక్యాల సెక్టార్ పరిధిలోని 5వ అంగన్‌వాడి కేంద్రంలో ఆయమ్మగా పనిచేస్తున్న జె. సాయమ్మ మృతి చెందడంతో ఆమె కుటుంబ సభ్యులను సిడిపిఓ మమత పరామర్శించారు. దహన సంస్కారాల నిమిత్తం రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీరటి శ్రీనివాస్,వార్డు సభ్యులు ఉట్నూరి నరేష్, సెక్టార్ సూపర్‌వైజర్ అనూహ్య, అంగన్‌వాడి జిల్లా ప్రధాన కార్యదర్శి గుగ్గిల స్వప్న, అంగన్‌వాడి టీచర్లు సుజాత, సువర్ణ, అనురాధ, రమ్య పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్ట్ పునరుద్ధరణ

### బ్యారేజీల పునరుద్ధరణకు కమిటీ ఏర్పాటు

హైదరాబాద్,ఏప్రిల్17 : కాళేశ్వరం ప్రాజెక్ట్ రిపేర్‌పై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల పునరుద్ధరణకు కమిటీ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు అనీ. పరిచిత్ మెహ్రా ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసింది. ఇంజినీర్లు, నిపుణులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది. మూడు బ్యారేజీల మరమ్మతులకు సమన్వయ కమిటీ ఏర్పాటు చేసింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ రిపేర్ పనులు వేగవంతం చేసేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రుతుపవనాలకు ముందే జియో టెక్నికల్ పరిశీలనలు పూర్తి చేయాలని తెలంగాణ సర్కార్ సూచించింది. మే 30వ తేదీలోగా పరిశీలనలు పూర్తిచేయాలని డెడ్‌లైన్ విధించింది. రోజువారీ పురోగతి నివేదికలు సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రతిరోజూ సాయంత్రం 5 గంటలకు రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించింది. సీడబ్ల్యూసీ ఎన్డీఎస్ఏ అనుమతులతో పనులు, డిజైనింగ్ పునరుద్ధరణ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించింది. రోజువారీ యాక్షన్ ప్లాన్‌తో పనులు చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వం సంబంధిత అధికారులను ఆదేశించింది.

## ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



**రాయికల్ ఏప్రిల్ 15 చట్టం :** ఉద్యోగ, ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో రాయికల్ తహసీల్దార్ నాగార్జునకు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. సీపీఎస్ రద్దు చేసి, వెంటనే పీఆర్సీ ప్రకటించాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. హెల్త్ కార్డులు ఇవ్వాలని, రిటైర్డ్ ఉద్యోగుల బిల్లులు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు అంతడుపుల గంగారాజం, బొల్లె గంగాధర్, రాపర్తి నర్సయ్య, ఎలిగేటి రాజాకిశోర్, దొంతి సతీష్, గాజంగి రాజేశం, ముక్కెర శేఖర్, చల్ల లక్ష్మారెడ్డి, కడుకుంట్ల అభయ్ రాజ్, చెట్పల్లి బాపూరావు, తిరుకోవెల వెంకట్ నర్సయ్య, ఆశన్న నిరంజన్, కృష్ణ హరి, నరేష్, కార్తీక్, గిరిధర్, రాము, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రొటేషన్‌లో మహిళలకు ప్రధాని పదవి

### కాంగ్రెస్ ఎంపీ కల్యాణ్ బెనర్జీ సూచన

**న్యూఢిల్లీ,ఏప్రిల్17 :** మహిళా రిజర్వేషన్ బిల్లు, డీలిమిటేషన్‌పై తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ కల్యాణ్ బెనర్జీ లోక్‌సభలో మాట్లాడారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 2002లో డీలిమిటేషన్ చేశారు. ప్రస్తుతం మనం 2026లో ఉన్నాం. ఇప్పుడు 2011 జనాభా లెక్కల ప్రకారం పునర్విభజన చేస్తామంటున్నారు. 15 ఏళ్లు గడిచిపోయింది. దీనిపై ప్రజలకు ఎలా న్యాయం చేస్తారు. మహిళా రిజర్వేషన్లకు మేం వ్యతిరేకం కాదు. కానీ, ఈ అంశాన్ని డీలిమిటేషన్‌తో లింక్ చేయడాన్ని వ్యతిరేకిస్తున్నాం. ప్రభుత్వానికి నేను కొన్ని సూచనలు చేస్తున్నా. మంత్రిత్వ శాఖలో మహిళలకు 50 శాతం రిజర్వ్ చేయాలి. ప్రధాని పదవిని కూడా రొటేషన్ పద్ధతిలో మహిళలకు రిజర్వ్ చేయాలి.

## మైతాపూర్‌లో రోడ్డు వివాదం హద్దులు ఖరారు చేసి అనుమతి ఇవ్వాలి

- తహసీల్దార్‌కు వార్డు సభ్యుల వినతిపత్రం
- నక్ష ప్రకారం సర్వే చేసినా అడ్డంకులు కొనసాగుతున్నాయన్న ఆవేదన



**రాయికల్ ఏప్రిల్ 17 చట్టం :** మండలంలోని మైతాపూర్ గ్రామంలో దుర్గాదేవి ఆలయానికి వెళ్లే రహదారి సమస్యను వెంటనే పరిష్కరించి, ప్రభుత్వ నక్ష ప్రకారం హద్దులు ఏర్పాటు చేసి రోడ్డు నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని శుక్రవారం గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, స్థానిక నాయకులు తహసీల్దార్ నాగార్జునకు వినతిపత్రం సమర్పించారు. గ్రామంలోని గనె గుట్టపై ఉన్న కనకదుర్గమ్మ సన్నిధికి రాజ్యసభ సభ్యుడు దినకోండ దామోదర్ రావు నిధుల నుంచి రూ.15 లక్షలు మంజూరు చేసి సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభించినట్లు తెలిపారు. అయితే పక్కనే ఉన్న పట్టా భూమి యజమాని రహదారికి అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు.

ఈ నేపథ్యంలో గతంలో కలెక్టర్ ఆదేశాల మేరకు సర్వే అధికారులు గ్రామానికి వచ్చి నక్ష ప్రకారం భూమి కొలతలు వేసి హద్దులు ఏర్పాటు చేసినా, వాటిని తొలగించడంతో సమస్య కొనసాగుతోందన్నారు. ఇప్పటికైనా అధికారులు గ్రామానికి వచ్చి హద్దులు పునఃస్థాపించి రహదారి పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బూస గంగ మల్లయ్య, అనుమల్ల రమ, భూపెల్లి పరమేశ్వర్, తొగిటి నవీన్ కుమార్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ రాజనాల మధు కుమార్, నాయకులు అనుమల్ల సత్యనారాయణ, కొల్ల కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

--------------

# ప్రజలకు మరింత భారం కానున్న సీట్ల పెంపు !

మహిళా బిల్లు, డీలిమిటేషన్‌పై పార్లమెంటు సమావేశాలు వాడీవేడిగా సాగుతున్నాయి. ఈ సమావేశాలకు చాలా ప్రత్యేకత ఉంది. ఎందుకంటే ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న, చట్టసభల్లో అమలుకు నోచుకుని మహిళలకు 33శాతం రిజర్వేషన్ చట్టం నారీ శక్తి వందన్ అధినియమ్ మోడీ ప్రభుత్వం అమలు చేసేందుకు పట్టుదలగా ఉంది. నిజానికి ఇది ఎన్నో ఏళ్ల కల. ఇప్పటికే చాలా ఆలస్యం అయ్యింది. ఈ క్రమంలో దేశంలో 50శాతం ఉన్న మహిళలకు రిజర్వేషన్ అన్నది హక్కుగా దక్కాల్సిందే. పురుషాధిక్యాన్ని ఎదురొడ్డి నిలబ డాలంటే వారికి రిజర్వేషన్లు ఉండాల్సిందే. అయితే ఈ విషయంలో ఇప్పటికే ఉన్న సీట్లకు అనుగుణంగా అమలు చేయకుండా లోక్‌సభ సీట్లను 816కి పెంచడం అన్నది చాలా దారుణం. ఎందుకంటే ఉన్న లోక్‌సభ, అసెంబ్లీ సీట్లతోనే దేశం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతోంది. ప్రజాప్రతినిధులకు ఇచ్చే జీత భత్యాలు, పెన్షన్లు, క్వార్టర్లు, విమాన ఖర్చులు ఇలా చెప్పుకుంటూ పోతే తడిసి మోపెడువుతున్నాయి. ఈ ఖర్చులను తగ్గించి, జీతభత్యాల్లో కోత విధించి, పెన్షన్లు తగ్గించాల్సి ఉన్నా వాటిపై ఎవ్వరూ మాట్లాడడం లేదు. ఉద్యోగులకు లేని పెన్షన్లు వీరికెందుకన్నది చెప్పడం లేదు. ఒక్కొక్కరు రెండేసి పెన్షన్లు పొందుతు న్నప్పటికీ ఘనత వహించిన మోడీ ప్రభుత్వం గుర్తించడం లేదు. దీనిగురించి చట్టసభల్లో అడిగేవారు లేరు. ఇప్పుడు ఎంపిలు, ఎమ్మెల్యేల ఖర్చులు వేల కోట్లల్లో ఉంటోంది. దీనిని మరింతగా పెంచడం కన్నా తగ్గించాలి. ఒకవేళ సీట్లు పెంచాల్సి వస్తే ఓ 50 లేదా 60 వరకు పెంచి వుంటే బాగుండేది. కనీసం ఓ 600 వరకు పెంచి, అందులో 250 మహిళలకు కేటాయిస్తే మంచిది. ప్రజాప్రతినిధుల సంఖ్యను పెంచి జనం మీద బాదే బదులు తగ్గిస్తే మంచిది. సీట్లు పెంచడం లాభం కనుక పెంచుతున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. కానీ మహిళా భివృద్ధి కోసం పాటుపడే లక్ష్యంలో మాత్రం అభినందించాల్సిందే. మహిళల విద్యకు, ఆర్థికంగా ఎదిగేందుకు ఊతమివ్వాలి. విద్యారంగంలో మహిళలకు వడ్డీలేని రుణాలు ఇవ్వాలి. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి. ఉదారంగా వారికి రుణాలు ఇవ్వాలి. ఇవన్నీ చేస్తూనే కేంద్ర ప్రభుత్వం చట్టసభల్లో కూర్చోబెట్టడానికి అవకాశం కల్పించాలి. డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్న పార్టీలు ఇవన్నీ చర్చించాలి. సీట్ల సంఖ్యను పరిమితం చేసి, జీతభత్యాలన ఎత్తేసి, పెన్షన్లను రద్దు చేసేలా చర్చ చేయాలి. కేవలం రాజకీయ లబ్ధి కోసమే చేయడం అన్నది సరికాదు. బిజెపికి గత ఎన్నికల్లో కూడా మహిళా ఓటు బ్యాంకు చాలా కీలకంగా మారిందన్న గణాంకాలు ఉన్నాయి. 2014 నుంచి 2024 సార్వత్రిక ఎన్నికల్ని పరిశీలిస్తే.. మహిళల ఓట్ల వల్లే బిజెపి గెలిచిందనడంలో అతిశయోక్తి లేదు. 1998 ఎన్నికల్లో బిజెపికి మహిళా ఓటింగ్ 33 శాతం. అప్పుడు అటల్ బీహారీ వాజ్‌పేయి అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్‌కి 30 శాతమే. ఆ తర్వాత మళ్లీ బిజెపికి మహిళా ఓటింగ్ తగ్గినా.. 2014 నుంచి క్రమేణా పెరుగుతోంది. 2024 ఎన్నికల్లో కాంగ్రెస్‌కి 22 శాతం అయితే.. బిజెపికి 36 శాతం మహిళా ఓటింగ్ నమోదైందని ఎన్ఇఎస్ గణాంకాలే వెల్లడించాయి. అంటే మహిళలు అండగా ఉన్నందున ప్రతి విషయంలోనూ బిజెపి వారికి అనుకూల నిర్ణయాలు తీసుకోవాలి. ఇబ్బడిముబ్బడిగా ఎంపి, ఎమ్మెల్యే సీట్లు పెంచి, మహిళల కోసమే అని చెప్పడం సరికాదు. సీట్ల సంఖ్యను పెంచకుండానే వారికి 33శాతం అమలు చేయవచ్చు. విపక్షాలు కూడా ఇదే కోరుతున్నాయి. 2019లో 89.6 కోట్ల మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. వీరిలో 46.5 కోట్ల మంది పురుషులు, 43.1 కోట్ల మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. 2024కి 96.8 కోట్ల మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో మహిళా ఓటర్లు 47.1 కోట్లకి చేరారు. అంటే 2019కి కంటే 2024కి నాలుగు కోట్లమంది మహిళా ఓటర్లు పెరిగారు. ఇక ఈ ఎన్నికల్లో కొత్త ఓటర్లు 2.63 పెరగగా వారిలో 1.41 కోట్ల మంది మహిళలు, 1.22 మంది పురుషుల ఓటర్లు పెరిగారు. 2019లో 12 రాష్ట్రాల్లో రికార్డు స్థాయిలో మహిళా ఓటర్లు పెరిగారు. అయితే 2024లో 36 రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల్లో 19 రాష్ట్రాల్లో మహిళా ఓటింగ్ పెరిగింది. అందువల్ల న్యాయంగా వారికి దక్కాల్సిన సీట్లను ఇవ్వాల్సిందే. అయితే అందుకోసం ఉన్న పార్లమెంట్, అసెంబ్లీ సీట్లను భారీగా పెంచడం సరికాదు. ఇప్పుడున్న లోక్‌సభ సీట్లు 543 కాస్తా.. 816కి పెరుగుతాయని హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. ఈ సీట్ల కేటాయింపుల్లో కూడా ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకే ఎక్కువ సీట్లు వచ్చే అవకాశం ఉంది. లోక్‌సభ స్థానాల పరంగానూ, ఇటు రాష్ట్రాల పరంగానూ ఎంపి, ఎమ్మెల్యే సీట్లు పెరగడం ఓ రకంగా రాజకీయ పార్టీలకే తప్ప ప్రజలకు ఒనగూరే ప్రయోజనం ఉండదు. ఃరాజకీయంగా మహిళలు ఎదగాలన్నది, పరిపాలనలో భాగస్వామ్యం కావాలన్న విషయంపై ఎవరికీ వ్యతిరేకత లేదు. రాజకీయాల్లో ధనబలం, కండబలం నిరోధించాలంటే మహిళలను రాజకీయాల్లోకి తీసుకుని రావాల్సిందే. ఆ విషయంలో మహిళకు ఆర్థిక స్వేచ్ఛను కూడా ఇవ్వాల్సిందే. ఆస్తిలో హక్కులు కల్పించాల్సిందే. ఒకవేళ గెలిచినా.. మహిళల్ని తమ ఆలోచనలకు తగ్గట్టుగా పనిచేయనివ్వాలి. సామాజిక, ఆర్థిక పరంగా మహిళలు చైతన్యవంతంగా ఉంటే మంచి సమాజాం ఏర్పడుతుంది. సీట్ల పెంపు వల్ల పెద్దగా ప్రయోజనం లేదు. మహిళా కోటాను అమలు చేయడం కోసం సీట్లు పెంచాలనుకోవడం సరికాదు. అందువల్ల ఉన్న సీట్లలో 33శాతం అమలు చేయడమో లేదా, ఇపుడు 542ను 200కు పెంచడమో సబబుగా ఉంటుంది. ఏకంగా 816కు పెంచడం దేశంపై ముఖ్యంగా పన్నులు కట్టే ప్రజలపై భారం మోపడమే అవుతుంది.

## మరింత పెరిగిన బంగారం ధర

హైదరాబాద్,ఏప్రిల్17 : భారత్‌లో బంగారం ధరలు గత మూడు రోజులుగా ఎంతో కొంత పెరుగుతూనే ఉన్నాయి. అంతర్జాతీయ అనిశ్చితులు తగ్గుతాయన్న సంకేతాలతో పాటు అక్షయ తృతీయ సమీపిస్తున్న తరుణంలో పసిడికి డిమాండ్ అంతకంతకూ పెరుగుతోంది. గత మూడు రోజుల్లో పసిడి ధరలు సుమారు రూ.3 వేల మేర పెరిగాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ కథనం ప్రకారం, ఉదయం 6.30 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,55,580గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,42,610గా ఉంది. వెండి ధర దాదాపుగా స్థిరంగానే ఉంది. ప్రస్తుతం కిలో వెండి ధర రూ.2,74,900ల వద్ద కొనసాగుతోంది. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,56,670గా ఉంది. ముంబైలో రూ.1,55,580 వద్ద, న్యూఢిల్లీలో రూ.1,55,730 వద్ద కదలాడుతోంది. 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ పసిడి ధర చెన్నైలో రూ.1,43,610గా, ముంబైలో రూ.1,42,610గా, న్యూఢిల్లీలో రూ.1,42,760గా ఉంది. దేశవ్యాప్తంగా వివిధ నగరాల్లో వెండి ధరలు రూ.2.69 లక్షల నుంచి రూ.2.74 లక్షల వరకూ ఉన్నాయి. ఇక అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రస్తుతం ఔన్స్ (31.10 గ్రాములు) 24 క్యారెట్ల పసిడి ధర 4,787 డాలర్ల వద్ద, ఔన్స్ వెండి ధర 78 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

### లోయలో పడ్డ వ్యాన్: పదిమంది దుర్మరణం

**చెన్నై,ఏప్రిల్17** : తమిళనాడులో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. వ్యాన్ లోయలో పడ్డ ఘటనలో 10 మంది చనిపోగా.. మరి కొంతమంది తీవ్రంగా గాయపడ్డారు. కోయంబత్తూరు జిల్లాలోని వాల్పరై ఘాట్ రోడ్డులో ఈ విషాదకర ఘటన చోటుచేసుకుంది. శుక్రవారం కొండ ప్రాంతంలో ప్రయాణిస్తున్న ఓ వ్యాన్ అదుపుతప్పింది. వేగంగా వెళ్లి లోయలో పడిపోయింది. పైనుంచి కిందపడ్డంతో వ్యాన్ నుజ్జునుజ్జయింది. వ్యానులో ఉన్న పది మంది అక్కడికక్కడే చనిపోయారు. మరికొంతమంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడ్డ వారిని హుటాహుటిన ఆస్పత్రికి తీసుకెళ్లారు. పోలీసులు 10 మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కర్ణాటకలోని యాదగిరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. హైవేపై వేగంగా దూసుకు వెళుతున్న కారు టైర్ పేలింది. ఒక్కసారిగా అదుపుతప్పిన కారు.. వేగంగా వెళ్లి బస్సును ఢీకొట్టింది. దీంతో బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఆ మంటలు వేగంగా కారుకు వ్యాపించాయి. కారు, బస్సు మంటల్లో దగ్ధం అయ్యాయి. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఆరు మంది కాలి బూడిదయ్యారు. బస్సులో ఉన్న ఇద్దరు ప్రయాణికులకు స్వల్పగాయాలు అయ్యాయి.

# సిగాచీ బాధితులను నట్టేట ముంచారు

- **కోటి పరిహారం హామీ ఇచ్చి మరచిన సిఎం**
- **మరోమారు మండిపడ్డ హరీష్ రావు**



**హైదరాబాద్,ఏప్రిల్17** : సిగాచి ప్రమాద బాధితులకు ఇచ్చిన హామీని కూడా నిలుపుకోలేక తన అసమర్థతను సీఎం రేవంత్ రెడ్డి మరోసారి చాటుకున్నారని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. నాడు కోటి రూపాయల సాయం అంటూ సిగాచి బాధితులను నమ్మబలికి అందులో సగం కూడా వారికి చేర్చని రేవంత్ రెడ్డి నయవంచనలో తనను మించినవారు లేరని నిరూపించుకున్నారని అన్నారు. ఆ పూటకు మాటలు చెప్పడం.. ఆ తర్వాత తాను చెప్పిన మాటలకే విలువ ఇవ్వకపోవడం రేవంత్ రెడ్డికే చెల్లిందని విమర్శించారు. సిగాచి పరిశ్రమ అగ్నిప్రమాదంలో 54 మంది అమాయక కార్మికులు ప్రాణాలు కోల్పోతే, ఆ బాధితుల కుటుంబాలను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని అన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే సంఘటనా స్థలానికి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు వివేక్, దామోదర రాజనర్సింహ.. మృతదేహాల సాక్షిగా ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ఇస్తామని ఆర్భాటంగా ప్రకటించారని తెలిపారు. కానీ ఇదంతా కంటితుడుపు చర్యే అని, బాధితులకు జరిగిన న్యాయం శూన్యమని ప్రభుత్వం అసెంబ్లీలో ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంతో తేటతెల్లమైందని పేర్కొన్నారు. యాజమాన్యం, ప్రభుత్వం కుమ్మక్కై పరిహారం లెక్కల్లో చేస్తున్న మోసం అంతా ఇంతా కాదని హరీశ్‌రావు అన్నారు. ప్రభుత్వం అసెంబ్లీలో సమర్పించిన అధికారిక లెక్కల ప్రకారం, 54 మంది బాధితులకు కలిపి ఇప్పటివరకు చెల్లించిన రూ. 24.51 కోట్లను విభజించి చూస్తే, ఒక్కో కార్మికుడి కుటుంబానికి సగటున అందిన పరిహారం కేవలం రూ. 45.40 లక్షలు మాత్రమే అని తెలిపారు. అంటే ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన కోటి రూపాయల పరిహారంలో ఇంకా ఒక్కో కుటుంబానికి దాదాపు రూ. 54.60 లక్షల చొప్పున, మొత్తంగా రూ. 29.48 కోట్ల బకాయిని ఈ ప్రభుత్వం ఎగ్గొట్టి బాధితులను నట్టేట ముంచిందని మండిపడ్డారు. దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ పేద బాధిత కుటుంబాలను గాలికి వదిలేశారని మండిపడ్డారు. ఇక్కడ మరో మోసం దాగుందని విమర్శించారు. యాజమాన్యం తాము 40 నుంచి 42 లక్షలు ఇస్తున్నామని కోర్టుల ముందు ఒప్పుకుందని చెప్పారు. అసలు నిజమేంటంటే, వారు సొంతంగా ఇచ్చిన 25 లక్షలకు.. కార్మికులు చనిపోవడం వల్ల చట్టబద్ధంగా వారికి రావాల్సిన పీఎఫ్, ఈఎస్ఐ, లైఫ్ ఇన్సూరెన్స్ డబ్బులను కూడా కలుపుకుని ఈ లెక్కలు చూపిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, యాజమాన్య అమానవీయతకు, దిగజారుడుతనానికి పరాకాష్ట అని మండిపడ్డారు. అంతేకాదు, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయిన కార్మికుల వైద్య ఖర్చులను కూడా ఈ అరకొర పరిహారంలోనే కోత విధించడం దారుణమని అన్నారు. ఇక ప్రమాదంలో కాలి బూడిదై ఆచూకీ దొరకని 8 మంది కార్మికుల కుటుంబాలను డెత్ సర్టిఫికెట్ల కోసం నెలల తరబడి ఆఫీసుల చుట్టూ తిప్పించుకున్న దుర్మార్గ ప్రభుత్వం ఇది అని విమర్శించారు. ఇది కేవలం ఒక ప్రమాదం కాదు, యాజమాన్యం నిర్లక్ష్యంతో జరిగిన సామూహిక హత్య అని హరీశ్‌రావు అన్నారు. ఫ్యాక్టరీలో భద్రతా ప్రమాణాలు గాలికొదిలేశారని విచారణలో ఆధారాలతో సహా స్పష్టంగా తేలిందని చెప్పారు. బాధితుల పక్షాన హైకోర్టులో కేసు వేసి, న్యాయస్థానం మొట్టికాయలు వేస్తే తప్ప పోలీసులు కదలలేదని హరీశ్‌రావు తెలిపారు. తూతూ మంత్రంగా ఎండీని అరెస్టు చేయడం, వెంటనే ఆయన బెయిల్ మీద బయటకు వచ్చేలా పరోక్షంగా సహకరించడం చూస్తుంటే.. ప్రభుత్వానికి, కంపెనీ యాజమాన్యానికి మధ్య ఉన్న లోపాయికారీ ఒప్పందాలు ఏమిటో అర్థం అవుతూనే ఉందన్నారు.

ఆనాడు మృతదేహాల సాక్షిగా ఇచ్చిన మాట ప్రకారం, పీఎఫ్, ఈఎస్ఐ డబ్బులతో సంబంధం లేకుండా ప్రతి బాధిత కుటుంబానికి కోటి రూపాయల పరిహారం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## రాష్ట్రంలో ఎక్సైజ్ పాలసీలో మార్పులు

- ప్రజలకు నాణ్యమైన మద్యం సరఫరా
- జగన్ హయాంలో కల్తీ మద్యానికి 30వేల మంది మృతి
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి



**గుంటూరు,ఏప్రిల్17 :** రాష్ట్రంలో ఎక్సైజ్ శాఖలో గణనీయమైన మార్పులు తీసుకువచ్చామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం నియంత్రణ, నాణ్యత విషయంలో ప్రత్యేక చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో నాసిరకం మద్యం సేవించి అనేక మంది అనారోగ్యానికి గురయ్యారని, దాదాపు 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. జగన్ రెడ్డి పాలనలో సరైన బ్రాండ్లు అందుబాటులో లేక ప్రజలు ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తెచ్చుకుని తాగాల్సి వచ్చిందని విమర్శించారు. దేశంలోనే అతిపెద్ద మద్యం స్కామ్ వైసీపీ ప్రభుత్వంలోనే జరిగిందని, దాదాపు రూ.3,500 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం మద్యం నియంత్రణలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని గుంటూరు, కాకినాడ, విశాఖపట్నం, చిత్తూరు ప్రాంతాల్లో అత్యాధునిక ల్యాబ్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. మద్యం నాణ్యతను పరీక్షించి, ప్రజలకు హానికరంగా ఉన్న బ్రాండ్లను పూర్తిగా తొలగించినట్లు చెప్పారు. ప్రజలు విచ్చలవిడిగా మద్యం సేవించకుండా ఉండేందుకు వైన్ షాపుల్లో ప్రత్యేక గదుల (రూమ్) అనుమతులు కూడా ఇచ్చామని మంత్రి వివరించారు. ప్రజల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా మద్యం విధానంలో మరిన్ని మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

## పదేళ్లు అధికారంలో ప్రజలను ఎందుకు కలవలేదు

**ఇప్పడే పాదయాత్ర చేయాలని ఎందుకనో**

**కెటిఆర్‌పై విమర్శలు గుప్పించిన కవిత**

**ప్రజాసమస్యలు పరిష్కరించే వరకు ప్రభుత్వాన్ని నిదీస్తాం**

**జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**

హైదరాబాద్,ఏప్రిల్17 :పదేళ్లు బీఆర్ఎస్ అధికారంలో ఉందని.. పాదయాత్ర చేస్తానని మాజీ మంత్రి కేటీఆర్ (ఐఃఖీ) ఇప్పుడు ఎందుకు అంటున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. పదేళ్లు అధికారంలో ఉండి ఆయన ఎందుకు ప్రజల్లోకి పోలేదని నిలదీశారు. ప్రజా సమస్యలను పరిష్కరించేది అధికార పార్టీనేనని.. అందుకే కాంగ్రెస్‌ను టార్గెట్ చేశానని కవిత తెలిపారు. ఆయా సమస్యల ఆధారంగా బీఆర్ఎస్‌పైన కూడా మాట్లాడుతానని అన్నారు. పరిగిలో రైతు దీక్షకు మద్దతు ఇచ్చేందుకు వెళ్తున్నానని చెప్పి.. హరీశ్‌రావు హౌస్ అరెస్ట్ అయ్యారని తెలిపారు. ఆ సమయంలో హరీశ్‌రావు ఫోన్ చేస్తే పోలీసులు ఆయన ఇంటికి వచ్చి హౌస్ అరెస్ట్ చేశారని విమర్శించారు. హరీశ్‌రావు పరిగిదాకా కూడా పోలేదని ఎద్దేవా చేశారు. తాము పరిగి వెళ్లి రైతులకు మద్దతుగా దీక్షలో పాల్గొన్నామని స్పష్టం చేశారు. పోలీసులు తమను అరెస్టు చేశారని.. రైతులకు మద్దతుగా తాము నిలిచామని తెలిపారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో ఏ విధంగానైతే పోరాటం చేశామో...అదే విధంగా పరిగిలో కూడా పోరాటం చేశానని వెల్లడించారు. భవిష్యత్తులో కూడా పోరాటం చేస్తానని కవిత పేర్కొన్నారు. తెలంగాణలో అన్నివర్గాలకు అధికారం రావాలన్నదే తన ధ్యేయమని వ్యాఖ్యానించారు. అందరికీ అధికారమని మాట్లాడుతారని.. దీనిని ఆచరణలోకి తీసుకురావాలని తాను ప్రారంభించాకే తనకు కష్టాలు వచ్చాయని పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి పెట్టబోయే పార్టీకి మారోజు వీరన్న అనుచరులు, సీపీయూఎస్ఐ, దళిత బహుజన రాజ్యాధికార సంస్థ మద్దతు ఇచ్చారని తెలిపారు. శుక్రవారం జాగృతి కార్యాలయంలో కవితను పలువురు కలిశారు. ఆమెను కలిసిన వారిలో సీపీయూఎస్ఐ కేంద్ర కమిటీ కార్యదర్శి కోదండం, రాష్ట్ర కార్యదర్శి వెంకన్న, దళిత బహుజన రాజ్యాధికార కన్వీనర్ గుడిపల్లి రవన్న, మారోజు వీరన్న సహచరులు కిషన్ నాయక్ సహా పలువురు నాయకులు ఉన్నారు. ఈసమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు. ప్రతి కష్టాన్ని పాఠంగా భావిస్తూ.. సామాజిక తెలంగాణ సాధించే వరకు పోరాటం చేస్తానని కవిత స్పష్టం చేశారు. సర్వోదయ తెలంగాణ తన లక్ష్యమని.. అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. మారోజు వీరన్న అనుచరుల మద్దతు ఎంతో శక్తిని ఇస్తుందని అన్నారు. తమతో మారోజు వీరన్న అనుచరులు కలవటమంటే ఇక తమను ఆపే శక్తే లేదని పేర్కొన్నారు. ఏదైనా శని ఉంటే.. అది తొలగిపోవడం కోసమే తాను వారణాసి వెళ్లి పూజలు చేశానని ప్రస్తావించారు. తాను పెట్టే పార్టీ సక్సెస్ కావాలని కోరుకున్నానని తెలిపారు. బీఆర్ఎస్‌కు చెందిన కొందరు మాజీ ఎమ్మెల్యేలు తనను కలిశారని.. పేర్లు మాత్రం తాను బయటకు చెప్పనని అన్నారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్‌ను ముందుగా టార్గెట్ చేశానని తెలిపారు. తనను ఆ పార్టీ సస్పెండ్ చేసిందని కవిత ప్రస్తావించారు.

-----------------

## అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలి

**ఎమ్మార్వోకు ఉద్యోగుల వినతి**



**కొడిమ్యాల, ఏప్రిల్ 17(చట్టం) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ జాయింట్ యాక్షన్ కమిటీ(టీజీఈ జేఏసీ)రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం భోజన విరామ సమయంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారి ప్రధాన నాలుగు డిమాండ్లతో కూడిన వినతిపత్రంను తహశీల్దార్ నరేష్ కు అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ. .ఉద్యోగ, ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనియెడల భవిష్యత్తులో తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జేఏసీ కమిటీ కన్వీనర్ ముల్క శ్రీనివాస్, చైర్మన్ తరిగొప్పుల నరేష్, జేఏసీ నాయకులు బూట్ల రాజమల్లయ్య, గాలేటి తిరుపతిరెడ్డి, వంగ సంపత్ కుమార్, తైదల అంజయ్య, కల్లెడ అశోక్, మల్లారపు రాజు, నాంపల్లి రాజేశం, మోహనమ్మ, పద్మ, విమల, రజిత, అఫ్రోజ్ జహాన్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ డిప్యూటి చైర్మన్‌గా మరోమారు హరివంశ్

న్యూఢిల్లీ,ఏప్రిల్17 : రాజ్యసభ డిప్యూటీ చైర్మన్‌గా హరివంశ్ నారాయణ్ సింగ్ ఎన్నికయ్యారు. ప్రతిపక్ష అభ్యర్థులు ఎవరూ నామినేషన్ దాఖలు చేయకపోవడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. ఆయన ఉపసభాపతి బాధ్యతలు చేపట్టడం ఇది మూడోసారి. ఈ సందర్భంగా ప్రధాని మోదీ డిప్యూటీ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన అనుభవం రాజ్యసభకు ఎంతో అవసరమని అన్నారు. ఆయన అందరినీ కలుపుకుని వెళ్లాలని ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు. హరివంశ్ నేతృత్వంలో సభ మరింత శక్తిమంతం అవుతుందని అన్నారు. రాజ్యసభలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా నూతన ఉపసభాపతికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ప్రతిపక్షానికి కూడా తగిన ప్రాధాన్యం ఇస్తారని ఆశిస్తున్నట్టు తెలిపారు. ఆయన అందరి వాడని అన్నారు. ఇటీవల ఆయన రాజ్యసభ పదవీకాలం ముగిసింది. దీంతో ఆయనను రాష్ట్రపతి కోటాలో నామినేట్ చేశారు.

## దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టం

### డీలిమిటేషన్ పక్రియపై శశిథరూర్

**న్యూఢిల్లీ,ఏప్రిల్17 :** పార్లమెంట్‌లో లోక్‌సభ, శాసనసభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై చర్చ తీవ్రరూపం దాల్చింది. జనాభా ఆధారంగా సీట్ల సంఖ్యను పెంచాలనే ఉద్దేశ్యంతో, కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ పక్రియకు సంబంధించి చొరవ తీసుకుంటోంది. అయితే డీలిమిటేషన్ బిల్లును ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. శుక్రవారం రెండో రోజు కూడా డీలిమిటేషన్ బిల్లుపై చర్చ కొనసాగింది. డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుందని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ అన్నారు. లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ.. దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగదని ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతున్నారని, వారి మాటలకు విరుద్ధంగా డీలిమిటేషన్ బిల్లు రూపొందించారని ఆయన విమర్శించారు. డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలు రాజకీయంగా మరింత నష్టపోతాయని శశిథరూర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకురావడం మంచిదేనని, అయితే దీని అమలుకు 2011 జనాభా లెక్కలకు, నియోజకవర్గాల పునర్విభజన పక్రియకు ముడిపెట్టడారని ఆయన విమర్శించారు. ఒకేసారి 816 మంది సభ్యులకు సీట్లు పెంచడం ఆషామాషీ కాదన్నారు. దీంతో ఎన్నో సమస్యలు వస్తాయని హెచ్చరించారు. మరోవైపు లోక్ సభలో ఈ మూడు బిల్లుల ఓటింగ్ ఉత్కంఠ రేపుతోంది. సాయంత్రం 4 గంటలకు స్పీకర్ ఓంబిర్లా ఓటింగ్ చేపట్టనున్నారు. విపక్షాల్లోని పలు పార్టీలతో ఎన్డీయే నేతలు మంతనాలు చేస్తున్నారు. మరోవైపు ఓటింగ్ వేళ ఇండియా కూటమి వ్యూహరచన చేపట్టింది. ఇండియా కూటమికి భేటీకి ఆర్జేడీ హాజరుకావడంతో రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంది. ఒక్కొక సభ్యుడు ఉన్న పార్టీలను కూడా ఈ కూటమి సంప్రదిస్తోంది.

# దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

- న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలి
- తెలంగాణ ఉద్యోగుల జేఏసీ డిమాండ్
- మధ్యాహ్న భోజన విరామ సమయంలో అధికారులకు వినతిపత్రాలు

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఏప్రిల్ 17,( చట్టం బ్యూరో )**

రాష్ట్రంలో ఉద్యోగులకు సంబంధించిన దీర్ఘకాలికంగా అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టాక కొన్ని సమస్యలు పరిష్కారం అయ్యాయి. అయినప్పటికీ మిగతా ఎన్నో సమస్యలు అలాగే పెండింగ్‌లోనే ఉన్నాయి. ఇవే కాకుండా న్యాయబద్ధమైన డిమాండ్లు సైతం అమలుకు నోచుకోవడం లేదు. ఇదే విషయాన్ని వివిధ రూపాలలో సీఎస్, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అయినప్పటికీ వారి నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రాలేదు.

దీంతోనే పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి, సెక్రటరీ జనరల్ ఏొడ్నాల రాజశేఖర్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నేడు భోజన విరామ సమయంలో సిరిసిల్ల డివిజన్, మండల కేంద్రాలలో ఆర్డీఓలకు, తహశీల్దార్లకు వినతిపత్రాలను ఇవ్వడం జరిగింది. ఇదే విషయాన్ని ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లాలని కోరడం జరిగింది.

**తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ(టీజీఈ జేఏసీ) ప్రధాన డిమాండ్లు**

- జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలు పరచాలి.
- రిటైరైన ఉద్యోగులకు పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయాలి.
- హెల్త్ కార్డ్స్ తక్షణమే అమలు చేయాలి.
- సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానంను పునరుద్ధరించాలి.
- 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నియామకమైన ఉద్యోగులకు ఓపీఎస్ అమలు చేయాలి.



- పెండింగ్ బిల్లులతో పాటుగా పెండింగ్ డీఏలను విడుదల చేయాలి.
- గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలి.
- ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి.
- ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చేపట్టాలి.
- ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి.

కార్యక్రమంలో శాఖా జిల్లా అధ్యక్షులు గసికంటి శ్రీనివాస్,ప్రతీయు బాధ్యులు భూపేష్ రెడ్డి, ప్రజూశీ బాధ్యులు కావేరి తిరుపతి మరియు కనుకయ్య, నరేందర్, సత్యనారాయణ, మధుసూదన్ రావు, వెంకట్రావు తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ(టీజీఈ జేఏసీ) నాయకులు పాల్గొన్నారు

# విద్యార్థుల భవితవ్యానికి ఉపాధ్యాయులే పునాదులు

**ఆర్థిక భద్రత నేర్పించడం అభినందనీయంలి**



**వెలగటూర్, ఏప్రిల్ 17 (చట్టం):** వెల్గటూర్ మండలం తహసిల్దార్ శేఖర్, జగిత్యాల జిల్లా వెల్గాటూర్ మండలంలోని పాషిగామా ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 28, మంది బాలికలకు ఉపాధ్యాయులు సంపత్ కుమార్, మరియు మహేష్, లు సొంతంగా 7500, విలువగల లిసుకన్య, సమృద్ధి యోజన ఖాతాలను తీసి, వారికి అందించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల తహసిల్దార్ శేఖర్, మాట్లాడుతూ పాశిగామా పాఠశాలలో ఉపాధ్యాయులు వినూత్న కార్యక్రమాల ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని, ప్రాథమిక దశలో విద్యార్థులకు ఆర్థిక భద్రత కలిగించే విధంగా ఖాతాలను అందజేయడం చాలా గొప్ప విషయమని ఈ సందర్భంగా వారిని అభినందించారు.

మండల విద్యాధికారి ప్రభాకర్, మాట్లాడుతూ విద్యార్థులలో భవిష్యత్తులో ఉన్నత చదువులకు ఉపయోగపడే విధంగా ఈ ఖాతాలు ఉపయోగపడతాయని తెలియజేస్తూ ఉపాధ్యాయులను విద్యార్థులను అభినందించారు.

అనంతరం ప్రధానోపాధ్యాయులు సంపత్, మాట్లాడుతూ కుటుంబ ఆర్థిక వ్యవస్థలో మహిళలపై కీలక పాత్ర కావున సామాజిక బాధ్యతగా పాఠశాలలో చదివే విద్యార్థులకు సుకన్య ఖాతాలను అందజేయడం జరిగిందని భవిష్యత్తులో వాటిని ఉన్నత చదువులకు ఉపయోగించుకోవాలని తెలియజేశారు.

అనంతరం ఉపాధ్యాయులను సబ్ పోస్ట్ మాస్టర్, తపాలా సిబ్బంది మరియు గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ అభినందిస్తూ సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఎం ఆర్ ఓ శేఖర్, ఎం ఈ ఓ ప్రభాకర్ , సర్పంచ్ కాంద్రపు శిరీష, ఉప సర్పంచ్ కొత్తూరు భూమయ్య ,పాఠశాల బృందం సంపత్ ,మహేష్ ,ప్రణీత,రజిత, ప్రవళిక, సబ్ పోస్ట్ మాస్టర్ కమలాకర్, మౌనిక, సుధాకర్ ,విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులలో మనోధైర్యం నింపడం కోసమే మోడల్ ఎంసెట్.

గజ్జెల శ్రీకాంత్ SFI జిల్లా కార్యదర్శి.

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఏప్రిల్ 17,( చట్టం బ్యూరో) :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మోడల్ ఎంసెట్ ఈరోజు నుండి ఈ నెల 21 వరకు జరుగుతున్న పరీక్షలను కరీంనగర్ లోని ఆల్ఫోన్స్ డిగ్రీ కళాశాలలో మొదటి రోజు ప్రారంభం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మోడల్ ఎంసెట్ పరీక్ష నిర్వహించడం జరుగుతుంది. ఈ పరీక్షకు ప్రముఖ విద్యావేత్త చుక్క రామయ్య గారు కన్వీనర్ గా వ్యవహరిస్తూ ప్రారంభించడం జరిగింది. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు వారిలోని భయాన్ని పోగొట్టి ధైర్యాన్ని నింపడం కోసం ఈ పరీక్ష నిర్వహించడం జరుగుతుంది. విద్యార్థులను సృజనాత్మకతను వెలికి తీయడం కోసం ఈ పరీక్ష ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేయడం జరిగింది. మొదటిసారి విద్యార్థులు రాసి సందర్భంలో చాలా భయం నాకు గురై సరిగా పరీక్ష రాయలేకుండా ఇబ్బంది పడే అవకాశం ఉంటుంది, అలాంటి విద్యార్థుల కోసం ఈ పరీక్ష ఎంతగానో ఉపయోగపడుతుంది. ఎస్ఎఫ్ఐ నిరంతరం విద్యా రంగ సమస్యల పైన పోరాటాలు చేస్తూ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు భయాందోళన పోగొట్టడం కోసం ఇలాంటి పరీక్షలను నిర్వహించడం



జరుగుతుందని తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి గట్టు ఆకాష్, నాయకులు సన్నీ, రాకేష్ , విద్యార్థులు పాల్గొన్నారు.

# హీల్ బాలల ఆశ్రమాన్ని సందర్శించిన సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ



**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం ఏప్రిల్ 17 చట్టం ప్రతినిధి :** బాలల స్వర్గధామం హీల్ పారడైజ్ -సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ. ఇబ్బందులలోఉన్న బాలలకు ఉచిత వసతి -సిబిఎస్ఇ ఇంగ్లిష్ మీడియం విద్య, అంధ బాలలకు ఉచిత వసతి -విద్య, కంప్యూటర్ శిక్షణ తో పాటు క్రీడలు,సంగీత శిక్షణలు మాత్రమే కాక దక్షణాది రాష్ట్రల దివ్యాంగులకు ఉచిత హైటెక్ కృత్రిమ కాళ్ళు అందచేయుచున్న హీల్ సంస్థ సేవలు ప్రశంసనీయమని సిపిఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ అన్నారు. మండలం లోని తోటపల్లి లో గల హీల్ పారడైజ్ ను సందర్శించిన నారాయణ, కృత్రిమ అవయవ కేంద్రంలో కృత్రిమ కాళ్ళ తయారీని అడిగి తెలుసుకున్నారు. అంధ విద్యార్థులతో, కంప్యూటర్ శిక్షణార్థులతో ముచ్చటించారు. ఇటీవల విడుదలైన సిబిఎస్ఇ పదవ తరగతి పరీక్షలలో హీల్ విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించినందుకు పాఠశాల ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో హీల్ కార్యదర్శి తాతినేని లక్ష్మి, సిఈఓ కూరపాటి అజయ్ కుమార్, హీల్ డైరెక్టర్ వైఏ చౌదరి, సిపిఐ నాయకులు మరియు సిఆర్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ ముప్పాళ్ళ నాగేశ్వరావు, సిఆర్ ఫౌండేషన్ డైరెక్టర్ ఫర్ ది ఏజ్- వి. చెన్నకేశవరావు తదితరులు పాల్గొన్నారు.

## రెండోరోజూ నల్లదుస్తులతో డిఎంకె సభ్యులు

**ఆదరాబాదరాగా చట్టాలను తేవడంపై కనిమొళి అభ్యంతరం**

**న్యూఢిల్లీ,ఏప్రిల్17 :** మహిళా రిజర్వేషన్ అమలు, లోక్‌సభ సీట్ల పెంపు బిల్లులపై పార్లమెంటులో రెండోరోజు చర్చ ప్రారంభమైంది. ప్రతిపక్షాల నిరసనల నడుమ సభ సాగుతోంది. ప్రభుత్వ తీరుపై మరోసారి ప్రతిపక్షాలు మండిపడ్డాయి. సభలో చర్చ జరుగుతుండగా మహిళా రిజర్వేషన్‌పై గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారని ఆక్షేపించాయి. కేంద్ర ప్రభుత్వం తీరుపై డీఎమ్‌కే ఎంపీ కనిమొళి మండిపడ్డారు. డిఎంకె ఎంపిలు వరుసగా రెండోరోజూ నల్లదుస్తులతో సభకు హాజరయ్యారు. హోం మంత్రి అమిత్ షా పొంతన లేని సమాధానాలు చెబుతున్నారని ఈ సందర్భంగా కనిమొళి అన్నారు. రోజుల వ్యవధిలో బిల్లులు ఆమోదింపచేసుకోవాలనే ప్రయత్నంలో రాజకీయ లెక్కలు కనిపిస్తున్నాయని అన్నారు. ఇది అసలైన సమాఖ్య స్ఫూర్తి కాదని అన్నారు. రాష్ట్రాల హక్కులను ఈ ప్రభుత్వం గుర్తించట్లేదని అన్నారు. ఢిల్లీ సార్ల కోసమే రాష్ట్రాలు ఉన్నట్టు కేంద్రం వ్యవహరిస్తోందని అన్నారు. కేంద్రం చర్యలపై మండిపడ్డారు. డీలిమిటేషన్‌కు మహిళా రిజర్వేషన్ బిల్లు బందీగా మారిందని అన్నారు.

# నిశాని గ్రామ దేవత పెద్దవేట సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్.

- విజేత అరకులోయ మండలం చినలబుడు.



దుంబ్రిగుడ: మండలంలోని కురిడి పంచాయితీ పిత్తమరిగుడలో నిశాని గ్రామ దేవత పెద్దవేట పండుగ సందర్భంగా నిర్వహించిన మెగాక్రికెట్ టోర్నమెంట్లో 16 జట్లు పాల్గొన్నాయి. ఫైనల్ పోరులో అరకులోయ మండలం చినలబుడు గ్రామం జట్టు గెలుపొందింది. విన్నర్ జట్టుకు 13వేల నగదుతో పాటు సీల్డ్ మెమొంటో బహుకరించారు. టోర్నమెంట్ను నిర్వహిస్తున్న పిత్తమరిగుడ రన్నర్ జట్టు గా నిలిచింది 10వేల నగదుతో పాటు మెమొంటో అందజేశారు. ఈసందర్భంగా ఫైనల్ మ్యాచ్ కు నియోజకవర్గ వైసీపీ యూత్ నాయకులు మొశ్య రంజిత్ కుమార్ పాల్గొని ఇరు జట్లుకు శుభాకాంక్షలు తెలిపారు. గిరిజన క్రీడాకారులు క్రీడలపాట్ల ఆసక్తి కనపరచాలని అన్నారు. ఈసందర్భంగా టోర్నమెంట్లో లొక్కొయి జీనబందు, గడ్డంగి రఘు, వంతల జోయో, గిడ్డంగి ముకుంద్, లోకోయి సతీష్ కుమార్, చిరంజీవి మనోజ్,తదితరులు పాల్గొన్నారు.



## టజీఈజేఏసీ పిలుపు మేరకు నల్ల బ్యాడ్జీలతో నిరసనలో పాల్గొన్న SRR ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల, కరీంనగర్ సిబ్బంది



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా/ ఏప్రిల్ 17 ,( చట్టం బ్యూరో )**

SRR ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లోని అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది టజీఈజేఏసీ (Telangana Collegiate Education JAC) జజజు జీూజ చైర్మన్ డాక్టర్ సురేందర్ రెడ్డి గారు ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగ పరమైన అన్ని ప్రధాన డిమాండ్ల పరిష్కారం కోసం టజీఈజేఏసీ నిర్ణయించిన కార్యాచరణలో భాగంగా భోజన విరామ సమయంలో ఈ నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా సిబ్బంది తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు మరియు పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ నిరసన కార్యక్రమంలో సిబ్బంది ఐక్యంగా పాల్గొనడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో TGEJAC అడిషనల్ సెక్రటరీ ఆ.నాగరాజు,కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎ. రాజయ్య ,ా.ా.ావ్ ఉమా రాణి, డా.ు. శ్రీనివాస్, వీ. రాజేష్ ,డా.వీ. శ్రీనివాస్ రెడ్డి, డా వీ.సత్య ప్రకాష్, డా టీ.కరుణాకర్, =. సంజీవ్, డా వీ. మల్లారెడ్డి, డా.ూ.శంకరయ్య, డా చీ. శ్రీనివాస్,డా.=. శ్రీనివాస్ ,సుధాకర్, మరియు ఇతర అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది నరేందర్ , తార, కొమురయ్య, స్వామి, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబంలో మెరిసిన ఆణిముత్యం...

- సాకే భావనకు అభినందనలు తెలిపిన...
- మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్..




**నార్పల ఏప్రిల్ 17, (చట్టం) న్యూస్ :** బుక్కరాయసముద్రం మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్న సాకే పద్మావతి, సాకే అంజనేయులు కుమార్తె సాకే భావన ప్రభుత్వ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో తన ప్రతిభతో అందరి ప్రశంసలు అందుకుంది. పేద కుటుంబంలో జన్మించినప్పటికీ కష్టాలను జయిస్తూ విద్యలో మెరిసిన భావన గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్ గారు భావనను అభినందిస్తూ, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశీర్వదించారు. ఆమె సాధించిన విజయంపై గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, యువత, మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. పేదరికం ప్రతిభకు అడ్డుకాదని నిరూపించిన భావన మరెంతో మందికి ఆదర్శంగా నిలుస్తోందని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ వేదాంతం నాగరత్నమ్మ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శులు. నీలం భాస్కర్,సాకే రామాంజనేయులు,ఎస్సీ సెల్ నాయకులు మంత్రి ఆంజనేయులు,ప్రభుదాస్, మల్లెపోగుల నాగేష్,ఖాదర్ పేట నాగేంద్ర, సాకే ఆంజనేయులు చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల భద్రత కోసం పటిష్ట చర్యలు

**ఎస్ఐ అశ్విని**




విశాఖ ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ రాజేష్ ఆధ్వర్యంలో ఎస్ఐ అశ్వని శుక్రవారం తాటిచెట్లపాలెం లోని ఆపరేషన్ చిన్నారి తల్లి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అశ్విని మాట్లాడుతూ చిన్నారులు, మహిళలపై లైంగిక దాడులను అరికట్టేందుకు, సురక్షితమైన వాతావరణాన్ని కల్పించే లక్ష్యంతో ఏపీ పోలీస్ విభాగం 'ఆపరేషన్ చిన్నారి-తల్లి' కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. "సురక్షిత బాల్యం-సుస్థిర భవిష్యత్తు" నినాదంతో, నేరస్థులపై కఠిన చర్యలు, నిఘా, అవగాహన సదస్సులతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు.

## సీతారాంపురం ప్రాథమిక పాఠశాలలో వీడ్కోలు సమావేశం

**మహబూబాబాద్ జిల్లా మరిపెడ , ఏప్రిల్ 17, చట్టం న్యూస్, :**

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని సీతారాంపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అదరోహించాలని క్రమశిక్షణతో, అకుంఠిత దీక్షతో పట్టుదలతో విద్యనభ్యసించి భావి భారత పౌరులుగా భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గుగులోత్ మంగీలాల్,లింగాల మహేష్ గౌడ్, కవిత, వెంకటేశ్వరరావు , సందీప్ కుమార్, ఆదిలక్ష్మి, సారిక, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## చట్టం సాహితీ లోకం
95814 19999

### మౌనమేలనోయి?



మౌనమేలనోయి ఈ మరపురాని రేయి? అంటూ కథానాయిక పాడి, ఆడి అలరించవచ్చు.
కానీ మౌనము మానవుల అత్యుత్తమ పరిభాష.
కోపతాపాలలో మానవుడు ఆచరించవలసిన భాష మౌనం.
మనుజుల శక్తియుక్తులను పెంచుటకు ఆచరణాత్మక ధ్యానం.
వాస్తవానికి మౌనం మన అంతరంగాలలోకి మన పయనం.
జనారణ్యానికి దూరంగా ప్రశాంతంగ మునుల తపము మౌనం.
ఆచరణాత్మక ధ్యానమనో ప్రస్థాన సాధనకు సాధనమే మౌనం.
మౌనం ద్వారా అనేక భావాలను పలకవచ్చు, తేలికగా.
సమస్యలను మన నుండి దూరంగా ఉంచుతుంది, మౌనం.
మౌనం అర్థం లేనిది కాదు. మౌనంలో దాగి ఉంది, పరమార్థం.

ఎన్నో వేల ప్రశ్నల సమాధానం మౌనం.
మాటల కోటలను కూల్చుతుంది.
మనిషికి మననం నేర్పే జ్ఞానమే మౌనం, ఎన్నో సమస్యల పరిష్కారం.
మనసుకు వెలుగును చూపే, వెలుగు లోకి పయనం మౌనం.
మగతల పొరలు చీల్చుతుంది, మాటలకు అందని లోతు మౌనం.
మనిషి మనసు విరిగినపుడు వచ్చే అతి పెద్ద శబ్దం పేరు మౌనం.
ఒక వ్యవస్థ పట్ల, మనిషి పట్ల శక్తివంతమైన ధిక్కారం మౌనం.
గుండెలలోని ఆవేదనకు, మూగబాధకు ఒక రూపం మౌనం.
మౌనం మాటలు లేకపోవడం కాదు, మనతో మనం మాట్లాడే ఏకాంతం.
పరుషపు మాటల కన్నా, మౌనం అత్యంత ఆచరణీయము అని ఒక ఉవాచ.
ఎదుటివారు మన సహనాన్ని పరీక్షించుతున్నపుడు మౌనం శ్రేయస్కరం.
కుటుంబ సంబంధాలను కాపాడడానికి, కొన్ని పరిష్కారాలకు మౌనం ఆయుధం.

రచన:ముక్కా సత్యనారాయణ
పెనుగంచిప్రోలు,
ఎన్టీఆర్ జిల్లా

## చట్టం సాహితీ లోకం
95814 19999

### కవితా.. ఓకవితా..చూపించు మంచి భవిత.:



కవితా..నవతకై తపిం ప్రతి చోటా
అంకురమై మొలకెత్తు ప్రతి నోట
అంకుశమై చెడుపై దండెత్తు
అమృత బిందువులై వెదజల్లు
అహరహరము అణగారిన వర్గాలకై తపించు..
కవితా..ఓ కవితా..చూపించు మంచి భవిత.

ఆమనితో సేద దీరమంటుంది మది
ఆదమరచి ఉండకూడదంటుంది
ఆవేశము పదములో చూపమంటుంది
ఆలోచన లే నీ నయనాలు కావాలంటుంది...
కవితా..కవితా..చూపించు మంచి భవిత

ఇహ పర సుఖములపైనా
ఇనుడివేసవితాపము పైనా
ఇద్దరి మనుజుల వేదన పైనా
ఇతమిద్ధం లేని విషయాలపైనా...
కవితా..ఓ కవితా..చూపించు మంచి భవిత.

ఈసురోమని సమాజమున్నపుడు
ఈసడించు వారు ఎక్కువైనప్పుడు
ఈసుని ఆజ్ఞను జనులు పాటించనపుడు
ఈటెలమాటలువదలిసరసపు విరిజల్లులు మనమునచల్లుతు
కవితా.. ఓ కవితా..చూపించు మంచి భవిత.

సకల జనులు మధ్యలో మంచిని చూపించు
అగ్ర దేశాలనడుమ శాంతిని ప్రభోదించు
అధికారం, అహంకారం వలదని చాటించు
నేటి సమాజానికి నీవు కావాలి జ్వలిత
కవితా..ఓ కవితా..చూపించు మంచి భవిత.

డాక్టర్ కవికోకిల కొఠారి వెంకటరత్నం.
కవి, రచయిత,
వి. కోట. చిత్తూరు జిల్లా.
9000169823

## చట్టం సాహితీ లోకం
95814 19999


### వలస వెళ్తున్న సాంప్రదాయాలు



కాడెడ్ల బండి పచ్చని పొలాలు
పల్లె సోయగాలు వలస వెళ్లి
పట్నం నగరం కు నడక సాగిస్తున్నారు నేటి జనం
జీవన గమనం గమ్యం కోసం ధనం
వ్యాపారం కోసం చదువు సామ్రాజ్యం కోసం
సాంప్రదాయాలు వలస వెళ్తున్న వైనం
కట్టు బొట్టు లో మార్పు
కాయ కష్టం లో మార్పు
తిండి నివాసం లో మార్పు
సూచనలు సలహాలలో మార్పు పెద్ద చిన్న
కుటుంబం వర్గం లో మార్పు
ప్రేమ ఆప్యాయతల్లో మార్పు
అనురాగం ఆత్మీయతల్లో మార్పు
కొందరు కరువు కోసం వలస
కొందరు కలిమి కోసం వలస
మొత్తం గా వలస వెళ్తున్న వి భారతీయ సాంప్రదాయాలు ...

డి చాంద్ బాషా రచయిత

## చట్టం సాహితీ లోకం
95814 19999



### నిశ్శబ్దపు మర్యాదలు

మన తప్పులు గట్టిగా వినిపించవు
అవి నిశ్శబ్దంగా జరుగుతుంటాయి
చూపు తప్పించడం
వినకపోవడం
ఉండీ లేకపోవడం

"నేను తప్పు చేయలేదే!"
అనుకునే మనసుకి తెలియదు
మర్యాదలు ఎప్పుడూ మాటల్లో ఉండవని
అవి క్షణాల్లో కనిపిస్తాయని

ఎదుటి మనిషి మాట్లాడుతుంటే
మన చూపు స్క్రీన్‌పై జారిపోతే
అది అవమానం అని
మనసు గ్రహించదు

చెవుల్లో మోగేది పాటే అయినా
వినిపించని మాటలు
మనిషిని మన నుండి దూరం చేస్తాయని
మనకు వినిపించదు

మర్యాద అనేది పెద్ద పదం కాదు
చిన్న కదలికల్లో ఉండే విలువ
ఒక చూపులో గౌరవం
ఒక వినికిలో మనసు
ఒక నవ్వులో మనిషితనం

కాలం మారింది అంటాం
మనం మారిపోయామని మాత్రం ఒప్పుకోం
సాంకేతికత పెరిగింది
సంబంధాలు మాత్రం సన్నగిల్లాయి.


పెద్దలు అడిగేది నియమాలు కావు
గౌరవం మాత్రమే
మన నుండి వెళ్లిపోతున్నది కూడా
అదే గౌరవం

ఇంకా ఆలస్యం కాలేదు
ఫోన్‌ను కాసేపు పక్కన పెట్టి
మనిషిని చూడాలి
మాట వినాలి
మనసు కలపాలి
తెలువనివి నేర్చుకోవాలి
ఆచరించడం అలవర్చుకోవాలి

సెలవులకు పట్నం నుండి మన ఇంటికి వచ్చినా
తిరిగి పట్నం వెళుతున్నా
పెద్దలకు చెప్పడం
కాళ్ళకి నమస్కరించడం
వినయంగా మెదలడం సంస్కారం
కనీసం ఇది తెలియకపోతే ఎంత చదివినా
వృథానే సుమా !

ఎందుకంటే...
చిన్న మర్యాదలు పోయిన చోట
పెద్ద మనసులు నిలవవు

రామడుగు వేణుగోపాల్
దోహా ,ఖతార్ (మంథని)



## చట్టం సాహితీ లోకం
95814 19999

### ఆకాశం లో సగం



1.
సతియె పతిలో సగం సత్యం
ఆమె ఆకాశమున సగమే
నిజం అవకాశాల సగమే
మహిళ నిత్యం జగతి మూలం

2.
స్త్రీల గౌరవ మూర్తులిలలో
పూజలనందుకున్న ప్రాంతం
దేవతలెల్ల కొలువు సేతురు
పుణ్యభూమిగ చేయునింతియె

3.
అన్ని రంగాలందు సగమై
స్త్రీల శక్తిని చాటుకుంటూ
విజయ వీణా తంత్రి రాగాల్
నేడు శృతులకు ఇన్నునింపెను

4.
అప్పుడప్పుడు చేదు గుళికలు
కఠిన చట్టాల్ ఎన్ని ఉన్నా
అప్రమత్తం తప్పలేదిల
జాగృతించుము జయము నీవై

5.
వత్సరంబున ఒక్క దినము
గౌరవంబునొసంగుట కాదు
సదా నాతికవకాశ మీయ
జగతి వెలుగౌ! జనని జయహో!

రచన:
మహేంద్రాడ సింహాచలాచార్య
స్కూల్ అసిస్టెంట్ తెలుగు (టెక్కలి)
శ్రీకాకుళం జిల్లా
9703483648

### గౌరవం ఇవ్వని ఇంటికి వెళ్లకు.

ఆదరించని చోట
నీవు అడుగు పెట్టవద్దు

ప్రేమ లేని ఇంటికి
పదే పదే వెళ్ళవద్దు

అహంకారంతో ఉండే ఇంటికి
నీవు అసలు వెళ్ళవద్దు

గౌరవం ఇవ్వని ఇంటికి.
ఎప్పుడు వెళ్ళవద్దు

అనుమానపు వ్యక్తులతో
స్నేహం చేయవద్దు

అవసరాలకు వాడు కొనే
వాళ్లతో జాగ్రత్తగా ఉండు

పై పై పలకరింపులతో ఉండే
బంధువుల ఇంటికి వెళ్ళవద్దు

అతిస్నేహం ఎవరితో వద్దు
స్నేహానికి హద్దులు ఉండాలి

సోమరితనం వద్దు
నీ కష్టాన్ని నీవు నమ్ముకో

బడవలతో గొడవలు పడకు
తాగుబోతుల స్నేహం వద్దు

స్త్రీల తోపరిహాసాలుఆడవద్దు
స్త్రీలను గౌరవించడం నేర్చుకో

రచన సౌపాటి ప్రభాకర్
బ్రాహ్మణ కోడూరు గ్రామం
తెలుగు తేజం, సాహితీ రత్న
నంది అవార్డుల గ్రహీత
చరవాణి, 81 84 97 44 6 0



## చట్టం సాహితీ లోకం
95814 19999




### వారసత్వ సంపద అద్భుతం...!

మన ప్రపంచ వారసత్వ సంపద
మహా అద్భుతం
అనన్య సామాన్యం
అనిర్వచనియం
అమోఘం.
ఎల్లోరా గుహలు,అజంతా గుహలు
ఆగ్రా కోట,తాజ్ మహల్
హంపి స్మారక కట్టడాలు
మహాబలిపురం కట్టడాలు
రామప్ప ఆలయం
బృహదీశ్వర ఆలయం
కోణార్క్ సూర్య దేవాలయం
హోయ సలేశ్వర దేవాలయం
జైపూర్ నగరం
నిలుస్తున్నాయి చారిత్రక కట్టడాలు
సాంస్కృతిక వారసత్వంగా
చరిత్రకు సాక్ష్యంగా.
కజిరంగా నేషనల్ పార్క్
సుందర్ బాగ్ నేషనల్ పార్క్
పశ్చిమ కనుమలు
సహజ వారసత్వ ప్రదేశాలు
బహు సుందర సౌందర్యాలు
జీవ వైవిధ్య నిలయాలు
ప్రకృతి ప్రసాదాలు.
సహజ సంపద కాపాడుకొందాం
భావితరాలకు అందిందాం
మార్పును గౌరవిద్దాం
మన నాగరికతను రక్షించుకోందాం.

డా.యణమనగండ్ల రాజేందర్
వికాస వేదిక కార్యదర్శి
ఇల్లందు,
భద్రాద్రి కొత్తగూడెం



## చట్టం సాహితీ లోకం
95814 19999

### మాట కలిపితే మర్యాద పెరుగు...



మాటలు మంత్రాలు మాటలు తంత్రాలు
మాటలు మలయమారుతాలు
మాటలు ఆచితూచి మాటాడు
ఆలోచించి మాటాడు

మాటలు మర్యాద ను పెంచు
గౌరవాన్ని నింపు
మాటలు మనసులను కలుపు
మనుష్యులను విడదీయు

పరుషమైన మాటలు పౌరుషాన్ని తెచ్చు
సౌమ్య మైన మాటలు సాన్నిహిత్యాన్ని కోరు
చిన్నిచిన్ని మాటలు చిన్నతనం చేయు
పెద్ద పెద్ద మాటలు పరువు తీయును

మాటలు మంత్రముగ్ధులను చేయు
మాటలు శాంతము చేకూర్చు
సన్నిహితులను సమకూర్చు
మంచి మాటలతో మాలిన్యం తొలగించు

ఓపికతో వుండిచూడు ఓదార్పు లభించు
మౌనంగా వుండిచూడు మేలిమికలుగు
సమయస్ఫూర్తిగా మాట్లాడిచూడు సమస్యలు తగ్గు
అరకొరగా మాటాడు ఆరోగ్యంగా వుండు

మాట్లాడే ముందు ఆలోచించి మాట్లాడు
అనరాని మాటలు మాటాడి దూరంకాకు
నిందిస్తూ మాటాడి నిందలపాలకాకు
నిర్మలంగా మాటాడు నిమ్మలంగా వుండు

మాటలు తూటాలుగ పేల్చకు
మాటలు శరంలాగా వదలకు
మాట తూలితే బంధాలు దూరమగు
మాట కలిపితే మర్యాద పెరుగు...

రచన :- వేనాప
జి.ప.ఉ.పా.గుడిబండ
కోదాడ 98484 32533

## చట్టం సాహితీ లోకం
95814 19999

### "ఉపాధి హామీ పథకం "...



"చెమట చుక్కల సాక్షిగా "
ఉదయాన్నే లేచి చేతిలో గడ్డపార పట్టి.
పొద్దుపొడిచే వేళకు పొలంలో చేరి, వంద రోజుల పనిలో, వాటంగా మట్టిని తవ్వి,
చెమట చుక్కల సాక్షిగా బతుకు బండిని లాగుతున్నారు.
అది... ఉపాధి హామీల ఆత్మబంధం..

"మట్టిమనుషుల గీతం "...
ఎండనక, వాననక.. గట్టును పెంచుతూ,
కాలువను తవ్వుతూ, చెరువును పుడుస్తూ..
ఆకలిని జయిస్తూ.. ఆశలను పెంచుతూ...
ఉపాధి హామీ పథకం.. పెల్లెలా వెలుగుకి తోరణం.

కూలీల కన్నీరు ఆశ..
రేయింబవాళ్ళు కష్టపడినా..
కూలి డబ్బులు ఎప్పుడు పడతాయోనని...
నీరీక్షణలో... నిట్టూర్పుల...
కానీ, ఈ కష్టం కుటుంబానికి కొండంత అండ!

"ఉపాధి హామీ పథకం "...
తవ్వేది మట్టి కాదు.. భవిషత్తును!
వేసేది గట్టు కాదు.. ప్రగతికి బాటను!
మట్టి మనుషుల కష్టానికి...దొరికిన సార్ధకత!

చరణం : యస్. రాహుల్ నాయక్
చరవాణి :9912217220
రత్నతండా (వీరబోయినపల్లి ) నల్లగొండ







# టీవీ చుట్టూ అల్లిన పల్లెటూరి కథ

టీవీలు అప్పుడప్పుడే ఊళ్లలోకి ప్రవేశిస్తున్న 90వ దశకం నేపథ్యంలో తిమ్మరాజుపల్లి అనే పల్లెటూళ్లో జరిగే కథ ఇది. శివరాత్రి వచ్చిందంటే ఊరి వాళ్లంతా కలిసికట్టుగా చందాలేసుకుని పండగ ఘనంగా జరిపించడం.. ఆ సాయంత్రం అద్దెకి తెచ్చుకున్న టీవీలో కొత్త సినిమాలు చూసి ఆనందించడం పరిపాటి. అలాంటి ఊళ్లోకి తొలిసారి సొంతంగా ఓ టీవీ కొనుక్కుని తెచ్చుకుంటాడు రాజప్ప (ప్రదీప్ కొట్టె). ఎప్పుడైతే ఆ ఇంట్లోకి టీవీ వచ్చిందో.. అప్పటి నుంచి ఊరి వాళ్ల బుల్లితెర వినోదాలకు రాజప్ప ఇల్లు చిరునామాగా మారిపోతుంది. ఆ ఊళ్లో చిల్లర దొంగతనాలు చేస్తూ గడిపేసే సతీష్ (సాయితేజ్) కూడా టీవీ చూడటానికని వచ్చి.. రాజప్ప చెల్లి శారద (వేద జలంధర్)తో ప్రేమాయణం సాగిస్తుంటాడు. ఓసారి ఈ ప్రేమ విషయం రాజప్పకి తెలియడంతో పెద్ద గొడవ జరుగుతుంది. సతీష్‌ని తీవ్రంగా అవమానించడంతో.. 'ఏ టీవీని చూసైతే విర్రవీగుతున్నావో దాన్ని లేకుండా చేస్తాన'ని సవాల్ విసురుతాడు. సరిగ్గా అదే రాత్రి రాజప్ప ఇంట్లో టీవీ దొంగతనం జరగడంతో ఆ నింద సతీష్‌పై పడుతుంది. మరి ఆ తర్వాత ఏమైంది? నిజంగా ఆ టీవీని ఎవరెత్తుకెళ్లారు? తనపై నింద తప్పని నిరూపించుకునేందుకు సతీష్ ఏం చేశాడు? ఊరి పెద్దలిచ్చిన రెండు వారాల గడువు లోపల ఆ టీవీని.. అసలు దొంగల్ని తను కనిపెట్టాడా? లేదా? ఈక్రమంలో తనకెదురైన సవాళ్లేంటి? అన్నది మిగిలిన కథ. ఇప్పుడు అరచేతిలోకి వినోదాలు వచ్చేశాక టీవీ ప్రాధాన్యం ఎవరికీ పెద్దగా తెలియట్లేదు కానీ.. 80-90ల తరానికి టీవీ అంటే ఓ ఎమోషన్. బుల్లితెరతో పెనవేసుకున్న అనుబంధాలు.. దాని చుట్టూ అల్లుకున్న జ్ఞాపకాలు బోలెడన్ని. ఈ 'తిమ్మరాజుపల్లి టీవీ'తో ఆ జ్ఞాపకాల్ని.. ఆ అనుబంధాల్ని మరోసారి గుర్తు చేసే ప్రయత్నం చేశాడు దర్శకుడు మునిరాజ్. మలయాళ సినిమాల్లోలా చాలా సింపుల్ లైన్‌పై నడిచే చిత్రమిది. ఈ కథ ప్రధానంగా ఓ టీవీ దొంగతనం చుట్టూ తిరుగుతుంటుంది. సింగిల్ లైన్ కథలతో ప్రేక్షకుల్ని రెండు గంటల పాటు థియేటర్లలో కూర్చోబెట్టడం అంత తేలికేం కాదు. కథలో బలమైన డ్రామా పండినప్పుడే అది సాధ్యం. ఈ విషయంలో 'తిమ్మరాజుపల్లి టీవీ' పాసైంది. దర్శకుడు ఈ కథకి ఎలాంటి కమర్షియల్ హంగులు జోడించకుండా చాలా నిజాయితీగా తెరపై ఆవిష్కరించే ప్రయత్నం చేశారు. ఆ ఊరివాళ్ల మనస్తత్వాల్ని.. అక్కడి సంస్కృతి, సంప్రదాయాల్ని పరిచయం చేస్తూ కథని ఆరంభించిన తీరు బాగుంటుంది. నాయకానాయికల ప్రేమకథ ఎప్పుడైతే రాజప్పకి తెలుస్తుందో.. అక్కడి నుంచి కథలో సంఘర్షణ మొదలవుతుంది. ఇక తన ఇంట్లో టీవీ దొంగతనానికి గురైనప్పటి నుంచి కథ మరింత రసవత్తరంగా మారుతుంది. ఈక్రమంలో వచ్చే విరామ సన్నివేశాలు ఫర్వాలేదనిపిస్తాయి. తెరపై కనిపించేదంతా కొత్త వా÷-లళైనా ప్రేక్షకులకు అదెక్కడా ఇబ్బందిగా అనిపించదు. నాయకానాయికలతో పాటు తెరపై కనిపించే ప్రతి పాత్రా సహజమైన నటనతో గుర్తుండిపోతుంది. ఎల్లమ్మ పాత్రతో ఇచ్చిన ట్విస్ట్ ఆకట్టుకుంటుంది. దర్శకుడు తాను అనుకున్న కథని నిజాయితీగా చెప్పడంలో విజయం సాధించాడు. దీన్ని పూర్తిగా ఓ ప్లలెటూరిలోనే చాలా సహజంగా తెరకెక్కించారు. కిరణ్ అబ్బవరం నిర్మాతగా తొలి ప్రయత్నంలో చాలా తక్కువ బడ్జెట్‌లో ఆహ్లాదభరితమైన సినిమా చూపించగలిగారు. పాటలన్నీ కథలో భాగంగా ఉన్నాయి. నేపథ్య సంగీతం సినిమాకి మంచి ఫీల్‌ని జోడించింది. విజువల్స్ ఆకర్షణగా నిలుస్తాయి.





## సంక్రాంతికి వస్తున్నాం.. నాకెంతో ప్రత్యేకం


విక్టరీ వెంకటేష్ హీరోగా దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కించిన 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రం గతేడాది ప్రేక్షకుల ముందుకు వచ్చి బ్లాక్ బస్టర్‌గా నిలిచిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రికార్డులను సృష్టించడమే కాకుండా తాజాగా ప్రతిష్టాత్మక అవార్డును కూడా సొంతం చేసుకుంది. ముంబైలో జరిగిన ఇండియన్ నేషనల్ సినీ అకాడమీ అవార్డుల వేడుకలో అనిల్ రావిపూడి తెలుగు విభాగంలో 'ఉత్తమ దర్శకుడు' పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన కెరీర్‌లో 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా అత్యంత ప్రత్యేకమైనదని తెలిపాడు. కేవలం రూ.50 కోట్ల రూపాయల బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్ల రూపాయలకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించి, పెట్టిన పెట్టుబడికి ఆరు రెట్ల లాభాలను తెచ్చిపెట్టడం ఒక దర్శకుడిగా తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని ఆయన వెల్లడించారు. ఈ సినిమాకు కమర్షియల్ సక్సెస్‌తో పాటు విమర్శకుల ప్రశంసలు మరియు జాతీయ స్థాయి అవార్డు దక్కడం పట్ల అనిల్ రావిపూడి హర్షం వ్యక్తం చేశారు.



# త్రివిక్రమ్‌తో ఎన్టీఆర్ మరో సినిమా

ఎన్టీఆర్ వరుసగా భారీ ప్రాజెక్టులతో తన ఫ్యాన్స్‌కు ఫుల్ ట్రీట్ ఇవ్వడానికి సిద్ధమవుతున్నాడు. ఇప్పటికే స్టార్ దర్శకుడు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'డ్రాగన్' అనే యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్న తారక్, తన తదుపరి చిత్రాన్ని మాటల మాంత్రికుడు శ్రీనివాస్‌తో చేయనున్న విషయం తెలిసిందే. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన అరవింద సమేత వీర రాఘవ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించడంతో, ఈ కొత్త ప్రాజెక్ట్‌పై అంచనాలు మరింతగా పెరిగాయి. తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రం ఆధ్యాత్మికత, కమర్షియల్ ఎలిమెంట్స్ మేళవింపుతో కూడిన విభిన్న కథాంశంతో తెరకెక్కనుంది. ముఖ్యంగా కుమారస్వామి నేపథ్యం ఉండబోతుందని, విజువల్ వండర్‌గా మలచడానికి త్రివిక్రమ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరో ఆసక్తికర అంశం టైటిల్. సోషల్ మీడియాలో వినిపిస్తున్న ప్రచారం ప్రకారం, ఈ చిత్రానికి 'గాడ్ ఆఫ్ వార్' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను పరిశీలిస్తున్నారట. టైటిల్‌ను బట్టి చూస్తే, ఈసారి ఎన్టీఆర్‌ను మరింత ఉగ్రరూపంలో, శక్తివంతమైన పాత్రలో చూపించే అవకాశం ఉందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇదిలా ఉంటే, ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఈ రెండు సినిమాలకు సంబంధించిన కీలక అప్‌డేట్స్ రావొచ్చని ఫిలింనగర్ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. ఒకే రోజు త్రివిక్రమ్ ప్రాజెక్ట్ అధికారిక ప్రకటనతో పాటు, ప్రశాంత్ నీల్ దర్శకత్వంలోని 'డ్రాగన్' నుంచి కూడా అప్డేట్ వచ్చే అవకాశం ఉందట. ఈ డబుల్ అనౌన్స్‌మెంట్స్ ఎన్టీఆర్ అభిమానులకు నిజమైన పండుగలా మారనుండడం ఖాయం. ఒకవైపు భారీ యాక్షన్ డ్రామా, మరోవైపు ఆధ్యాత్మిక బ్యాక్‌డ్రాప్‌లో విజువల్ గ్రాండియర్ ఇలా రెండు విభిన్న జానర్లలో సినిమాలు చేయడం ద్వారా తారక్ తన గ్లోబల్ ఇమేజ్‌ను మరింత బలోపేతం చేస్తున్నాడు. మొత్తంగా ఎన్టీఆర్ తన కెరీర్‌లో అత్యంత కీలక దశలో ఉన్నాడని చెప్పాలి. వరుసగా భారీ ప్రాజెక్టులు, స్టార్ డైరెక్టర్లతో కాంబినేషన్లు, విభిన్న కథలు అన్నీ కలిసి టాలీవుడ్‌లో మరో సెన్సేషన్ సృష్టించడానికి సిద్ధంగా ఉన్నాయి. ఇక ఈ సినిమాలు ప్రేక్షకులను ఎలా అలరిస్తాయో చూడాలి.






# చిరాగ్ పాశ్వాన్‌తో ఎలాంటి రిలేషన్ లేదు


## క్లారిటీ ఇచ్చిన నటి కంగనా రనౌత్

కంగనా రనౌత్, చిరాగ్ పాశ్వాన్ ఆ ఇద్దరూ ఇప్పుడు ఫుల్ బిజీ అయ్యారు. పబ్లిక్ ఈవెంట్స్‌లో తరుచూ కనిపిస్తున్నారు. దీంతో కొందరు డౌట్స్ వ్యక్తం చేస్తున్నారు. ఆ ఎంపీలు ఇద్దరూ రొమాంటిక్ రిలేషన్‌లో ఉన్నారా అన్న అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఫిల్మ్ స్టార్ , ఎంపీ కంగనా రనౌత్ క్లారిటీ ఇచ్చారు. ఆ రూమర్స్‌కు ఆమె చెక్ పెట్టారు. చిరాగ్ పాశ్వాన్ కేవలం ఫ్రెండ్ మాత్రమే అని ఆమె చెప్పారు. తమ మధ్య రొమాన్స్ లేదని కంగనా పేర్కొన్నది. తమ మధ్య చాన్నాళ్ల పరియం ఉందని, పదేళ్ల క్రితం ఇద్దరం కలిసి సినిమా తీశామని, ఒకవేళ తమ మధ్య ప్రేమాయణం సాగి ఉంటే, మాకు పిల్లలు పుట్టేవారని కంగనా రనౌత్ పేర్కొన్నది. పాశ్వాన్‌తో తన రిలేషన్ చాన్నాళ్ల నుంచి అలాగే ఉందన్నారు. ఒకవేళ తనకు రొమాన్స్ కావాలనుకుంటే, అది జరిగేదని, కానీ అలాంటిది ఏమీ లేదని, అది కేవలం ఫ్రెండ్లీ పరిచయం మాత్రమే అని, అతను కూడా ఫిల్మ్ ఇండస్ట్రీ నుంచి వచ్చాడని, అందుకే తమ మధ్య పరిచయం కాస్త చనువుగా ఉంటుందని ఆమె అన్నారు. 2011లో రిలీజైన మిలే నా మిలే హమ్ చిత్రంలో కంగనా, చిరాగ్ పాశ్వాన్ కలిసి నటించారు. తన్వీర్ ఖాన్ ఆ చిత్రాన్ని డైరెక్ట్ చేశారు. ఆ తర్వాత ఇద్దరూ రాజకీయాల్లో రాణించారు. కానీ కంగనా అడపాదడపా చిత్రాల్లో నటిస్తోంది. చివరిసారి ఆమె ఎమర్జెన్సీ చిత్రంలో యాక్ట్ చేశారు.





## అల్లు అర్జున్ రాకాలో షారూఖ్ ఖాన్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరియు మాస్ కమర్షియల్ డైరెక్టర్ అట్లీ కలయికలో తెరకెక్కనున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'రాకా' పై ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. అయితే ఈ అంచనాలను మరింత పెంచుతూ తాజాగా ఒక బిగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ సినిమాలో బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ ఒక పవర్‌ఫుల్ పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం. అట్లీ ఇప్పటికే షారుఖ్‌తో 'జవాన్' వంటి భారీ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. అదే చొరవతో 'రాకా'లో ఒక కీలకమైన అతిథి పాత్ర కోసం షారుఖ్‌ను అడిగారని, అందుకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సినీ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. అల్లు అర్జున్ స్టైలిష్ యాక్షన్, అట్లీ టేకింగ్, దానికి తోడు షారుఖ్ ఖాన్ చరిష్మా తోడైతే ఈ చిత్రం గ్లోబల్ లెవల్‌లో రికార్డులు సృష్టించడం ఖాయమని మేకర్స్ భావిస్తున్నారు. అయితే ఈ విషయంపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



# చట్టం స్పోర్ట్స్

## ముకుల్ చౌదరికి కృనాల్ పాండ్యా వార్నింగ్

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో నిన్న బుధవారం జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ), లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జీ) జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో ఆర్సీబీ గెలుపొంది.. ఐపీఎల్ పాయింట్ల పట్టికలో తొలిస్థానానికి ఎగబాకింది. అయితే ఈ మ్యాచ్ జరుగుతున్న తొలి ఇన్నింగ్స్ అనగా లక్నో బ్యాటింగ్ చేస్తున్న సమయంలో మైదానంలో ఇరు జట్ల ఆటగాళ్ల మధ్య వాగ్వాదం జరిగింది. లక్నో బ్యాటర్ ముకుల్ చౌదరితో ఆర్సీబీ లెగ్ స్పిన్నర్ కృనాల్ పాండ్యా మధ్య వివాదం చెలరేగింది. కృనాల్ పాండ్యా బౌలింగ్‌లో ముకుల్ చౌదరి ఓ పవర్ ఫుల్ షాట్ కొట్టగా.. అదే సమయంలో వారిద్దరి మధ్య మాటలు జారినట్లు తెలుస్తోంది. అయితే కెమెరాలో ఆర్సీబీ స్పిన్నర్ కృనాల్ పాండ్యా కోపంతో అరుస్తున్నట్లు చూపించారు. కానీ, వారిద్దరి మధ్య ఏం జరిగిందనే విషయం తెలియరాలేదు. అయితే పిచ్‌లో ఉండే వికెట్ మైక్స్ వారి మాటలను రికార్డు చేశాయి. బౌండరీ తర్వాత కృనాల్ పాండ్యా స్లెడ్జింగ్‌కు పాల్పడినట్లు తెలిసింది. ముకుల్ చౌదరి మొదట కొట్టిన భారీ షాట్ తర్వాత.. కృనాల్ పాండ్యా ఆ బ్యాటర్‌ను స్లెడ్జింగ్ చేస్తూ, మరోసారి అదే షాక్ ఆడమని సవాలు విసిరాడు. క్రీజ్‌లో




మానసిక ఒత్తిడిని కలిగించే ప్రయత్నంలో, పాండ్యా తర్వాతి బంతినే కొట్టమని చౌదరిని స్పష్టంగా సవాలు చేశాడు. అదే విధంగా తన తర్వాతి బాల్‌లో కూడా బౌండరీతో ముకుల్ అలరించాడు. ఆ షాట్ తర్వాత ముకుల్ పాండ్యాతో నేరుగా కళ్ళలోకి చూస్తూ, తాను సవాలును స్వీకరించానని చెప్పాడు. తన తర్వాతి ఓవర్‌లో బ్యాటర్ వికెట్ తీస్తానని పాండ్యా శపథం చేయడంతో ఈ వాగ్వాదం కొనసాగింది. టీ20 క్రికెట్ మ్యాచ్ టెన్షన్ వాతావరణంలో స్లెడ్జింగ్ లేదా ఇరు టీమ్స్ సవాళ్లు సాధరణమైనా.. అయితే అందుకు కొంత హద్దు ఉంది. ప్రస్తుతం వీరిద్దరి వాగ్వాదం ఇప్పుడు ఐపీఎల్ నిర్వహణ అధికారుల వద్దకు చేరింది. క్రికెట్ స్ఫూర్తిని కాపాడేందుకు ఆటగాళ్ల ప్రవర్తన మరియు మైదానంలో దూకుడుకు సంబంధించి ఐపీఎల్ పాలక మండలి కఠినమైన మార్గదర్శకాలను పాటిస్తుంది. పరిస్థితి శారీరక ఘర్షణగా మారకుండా నివారించడానికి, స్టేడియంలో ఉన్న అంపైర్లు ఆటగాళ్లను నిశితంగా గమనిస్తూ కనిపించారు. ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు సంబంధించి మ్యాచ్ రిఫరీ నుండి వచ్చే ఏవైనా తదుపరి నివేదికల వల్ల, సంబంధిత ఆటగాళ్లకు జరిమానాలు లేదా అధికారిక హెచ్చరికలు విధించే అవకాశం ఉంది.

## కోహ్లీని ఆశ్చర్యపరిచిన మయాంక్ యాదవ్



క్రికెట్ మైదానంలో పోటీ ఎంత తీవ్రంగా ఉన్నా, ఆటగాళ్ల మధ్య ఉండే గౌరవం  ఆటకు అసలైన అందాన్ని తెస్తుంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా బుధవారం రాత్రి ఎం. చిన్నస్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, లక్నో సూపర్ జెయింట్స్  మధ్య జరిగిన ఉత్కంఠభరిత పోరులో అటువంటి ఒక అరుదైన దృశ్యం చోటుచేసుకుంది. మ్యాచ్ ముగిసిన తర్వాత లక్నో సూపర్ జెయింట్స్ యువ ప్లేయర్ చేసిన ఒక పని, విరాట్ కోహ్లీని సైతం ఆశ్చర్యానికి గురిచేసింది. లక్నో సూపర్ జెయింట్స్ నిర్దేశించిన 147 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఆర్‌సీబీకి విరాట్ కోహ్లీ (49 పరుగులు, 34 బంతులు) అద్భుతమైన పునాది వేశారు. తన క్లాసిక్ షాట్లతో చిన్నస్వామి స్టేడియాన్ని హోరెత్తించిన కోహ్లీ, కేవలం ఒక పరుగు దూరంలో హాఫ్ సెంచరీ మిస్ చేసుకున్నారు. అయితే, ఆర్‌సీబీ 5 వికెట్ల తేడాతో విజయం సాధించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకున్న తర్వాత, మైదానంలో ఆటగాళ్లందరూ ఒకరినొకరు అభినందించుకుంటున్న సమయంలో ఒక విశేషం జరిగింది. లక్నోకు చెందిన ఒక యువ ఫాస్ట్ బౌలర్ (వార్తల ప్రకారం మయాంక్ యాదవ్ లేదా యువ పేసర్ మయుక్ చౌదరి) విరాట్ కోహ్లీ దగ్గరికి వెళ్లి, ఆయన పట్ల ఎంతో వినయాన్ని ప్రదర్శించారు. కోహ్లీని ఒక లెజెండ్‌గా భావించే ఆ యువ బౌలర్, కోహ్లీ దగ్గరికి వచ్చి ఆయన ఆశీర్వాదం తీసుకున్నట్లుగా ప్రవర్తించడమే కాకుండా, వికెట్ల మధ్య కోహ్లీ వేగం మరియు ఫిట్‌నెస్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ హఠాత్పరిణామానికి కోహ్లీ కాసేపు ఆశ్చర్యపోయినా, వెంటనే ఆ యువ ఆటగాడిని ఆత్మీయంగా హత్తుకుని మెచ్చుకున్నారు. ఈ మ్యాచ్‌కు ముందు విరాట్ కోహ్లీ చీలమండ గాయంతో ఇబ్బంది పడుతున్నట్లు వార్తలు వచ్చాయి. అందుకే ఆయన ఈ మ్యాచ్‌లో 'ఇంపాక్ట్ సబ్‌స్టిట్యూట్'గా బరిలోకి దిగారు. ఫీల్డింగ్ చేయకపోయినా, బ్యాటింగ్ సమయంలో ఆయన క్రీజులో పరిగెత్తిన తీరు చూస్తుంటే ఎక్కడా గాయం లక్షణాలు కనిపించలేదు. ఆ యువ బౌలర్ కూడా ఇదే విషయాన్ని కోహ్లీతో చర్చిస్తూ, "మీ ఎనర్జీ లెవల్స్ చూస్తుంటే మాకే ఆశ్చర్యంగా ఉంది" అని అన్నట్లు తెలుస్తోంది. ఈ మ్యాచ్‌లో ఆర్‌సీబీ బౌలర్లు రసిక్ సలాం (4/24), భువనేశ్వర్ కుమార్ (3/27) అద్భుత ప్రదర్శనతో లక్నోను 146 పరుగులకే కట్టడి చేశారు. అనంతరం కోహ్లీ 49 పరుగులతో మెరవగా, చివర్లో రజత్ పాటిదార్ (27), జితేష్ శర్మ (23) మెరుపులు మెరిపించి ఆర్‌సీబీకి సునాయాస విజయాన్ని అందించారు. కేవలం 15.1 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించిన బెంగళూరు, తమ రన్ రేట్‌ను భారీగా మెరుగుపరుచుకుని టేబుల్ టాపర్‌గా నిలిచింది.

## రిషబ్ పంత్ ఎడమ మోచేతికి గాయం



ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా బుధవారం ఎం. చిన్నస్వామి స్టేడియంలో జరిగిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, లక్నో సూపర్ జెయింట్స్  మ్యాచ్‌లో ఒక ఊహించని పరిణామం చోటుచేసుకుంది. ఎల్ఎస్‌జీ కెప్టెన్ రిషబ్ పంత్ బ్యాటింగ్ చేస్తూ తీవ్రంగా గాయపడ్డాడు. మూడవ ఓవర్‌లోనే ఎయిడెన్ మార్క్రమ్ అవుట్ అవ్వడంతో క్రీజులోకి వచ్చిన పంత్, జోష్ హాజిల్‌వుడ్ వేసిన నాలుగో ఓవర్‌లో ఇబ్బంది పడ్డాడు. హాజిల్‌వుడ్ సంధించిన ఒక షార్ట్ డెలివరీని భారీ షాట్ ఆడబోయిన క్రమంలో బంతి నేరుగా పంత్ ఎడమ మోచేతికి బలంగా తగిలింది. ఆ దెబ్బకు పంత్ విపరీతమైన నొప్పితో మైదానంలోనే విలవిలలాడిపోయాడు. ఫిజియో వచ్చి ప్రాథమిక చికిత్స చేసినప్పటికీ పంత్ నొప్పి తగ్గలేదు. ఆ బాధ భరించలేక అతను కన్నీళ్లు పెట్టుకోవడం అక్కడున్న వారందరినీ కలిచివేసింది. బ్యాటింగ్ కొనసాగించలేక రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగే ముందు, తన వాచిన మోచేతిని బౌలర్ హాజిల్‌వుడ్‌కు చూపిస్తూ ఆవేదన వ్యక్తం చేశాడు. పంత్ మైదానాన్ని వీడటంతో లక్నో క్యాంప్‌లో ఆందోళన మొదలైంది. అయితే, తన జట్టు కోసం పంత్ అద్భుతమైన పోరాట పటిమను కనబరిచాడు. 16వ ఓవర్‌లో ఆయుష్ బదోని అవుట్ అయిన తర్వాత, తన ఎడమ చేతికి భారీగా బ్యాండేజ్ కట్టుకుని మళ్ళీ క్రీజులోకి వచ్చాడు. తన ఆరోగ్యం కంటే జట్టు ప్రయోజనాలే ముఖ్యమని పంత్ నిరూపించాడు. అయితే ఒక్క పరుగుకే వెనుదిరగడం ఫ్యాన్స్ కు నిరాశ కలిగించినా, అతని ఫైటింగ్ స్పిరిట్ ను అంతా మెచ్చుకుంటున్నారు.  ఈ మ్యాచ్‌కు ముందు లక్నో ఓపెనర్ మిచెల్ మార్ష్ బ్రాడ్‌కాస్టర్లతో మాట్లాడుతూ టీ20 క్రికెట్ మారుతున్న తీరుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ప్రస్తుత పరిస్థితుల్లో 200ం పరుగుల స్కోరు కూడా సురక్షితం కాదని, ఒకప్పుడు 200 పరుగులు చేస్తే గెలుస్తామనే నమ్మకం ఉండేదని గుర్తు చేశాడు. కానీ ఇప్పుడు అంత స్కోరు చేసినా ఇంకా కావాలా? అనే సందేహం కలుగుతోందని మార్ష్ పేర్కొన్నాడు. ముఖ్యంగా పవర్ ప్లే ఓవర్లలో ఓపెనర్లు దూకుడుగా ఆడటం ఇప్పుడు అనివార్యంగా మారిందని అభిప్రాయపడ్డాడు. గతంలో 6 ఓవర్లలో 65 నుండి 70 పరుగులు చేస్తే మంచి స్కోరు అనుకునేవారని, ఇప్పుడు కుర్రాళ్లు 90 పరుగుల వరకు చేస్తున్నారని ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. ఇండియన్ యువ ఆటగాళ్లు పవర్ ప్లేలో ఆడుతున్న తీరు చూస్తుంటే తాము కూడా ఇంకా వేగంగా ఆడాలనిపిస్తుందని మార్ష్ చెప్పాడు. ఎయిడెన్ మార్క్రమ్‌తో తన భాగస్వామ్యం గురించి చెబుతూ, ఓపెనర్లు మంచి ఆరంభాన్ని ఇవ్వడం జట్టు విజయానికి ఎంతో కీలకం అని అన్నాడు. బెంగళూరు వంటి చిన్న స్టేడియాల్లో పరుగుల వరద పారడం సహజమని, అందుకే భారీ స్కోర్లు నమోదవుతాయని అంచనా వేశాడు. పంత్ గాయం గురించి నెట్టింట ప్రార్థనలు వెల్లువెత్తుతున్నాయి. రిషబ్ పంత్ త్వరగా కోలుకుని పూర్తి ఫిట్‌నెస్‌తో తదుపరి మ్యాచ్‌లు ఆడాలని అభిమానులు కోరుకుంటున్నారు.

## సన్‌రైజర్స్‌తో మ్యాచ్‌కు ధోనీ దూరం!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) చరిత్రలో చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు ఓ ప్రత్యేక స్థానం ఉంది. ఈ లీగ్‌లో ఏకంగా 5 సార్లు ట్రోఫీ ని గెలుచుకొని..మోస్ట్ సక్సెస్‌ఫుల్ ఫ్రాంచైజీగా నిలిచింది. కానీ, గత రెండు సీజన్లుగా చెన్నై సూపర్ కింగ్స్ లీగ్ దశలో మ్యాచ్ గెలిచేందుకే తీవ్రంగా శ్రమిస్తోంది. కొన్ని సందర్భాల్లో పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగుభాగన ఉండి ట్రోల్స్ కు గురవుతోంది. అయితే చెన్నై గెలుపులోనూ ధోనీ ఉండగా.. ఇప్పుడు టీమ్‌లో ధోనీ లేకపోవడమే జట్టు వైఫల్యానికి ప్రధాన కారణమని ఫ్యాన్స్ అంటున్నారు.  ఈ సీజన్‌లో గాయం కారణంగా రెండు వారాల పాటు దూరమైన మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ.. లేకపోవడం చెన్నై టీమ్ వైఫల్యానికి కారణంగా తెలుస్తోంది. దీంతో ధోనీ ఎప్పుడొస్తాడని సీఎస్కే టీమ్ సహా అభిమానులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. అయితే శనివారం ఏప్రిల్ 18న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరగనున్న మ్యాచ్‌లో ధోనీ ఆడబోతున్నాడనే వార్తలు వచ్చాయి. కానీ, ఈ మ్యాచ్‌కు కూడా ధోనీ అందుబాటులో ఉండడం లేదని సమాచారం. సీఎస్కే మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ.. ఏప్రిల్ 23న వాంఖడే స్టేడియంలో ముంబై ఇండియన్స్‌తో జరిగే ఐపీఎల్ 2026 మ్యాచ్‌లో అందుబాటులో ఉంటాడని తాజా సమాచారం. పిక్క కండరాల గాయం కారణంగా ఆరంభ మ్యాచ్‌లకు దూరమైన సంగతి తెలిసిందే. ధోనీ లేకుండా చెన్నై ఆడిన మ్యాచ్‌ల్లో 2 విజయాలు, 3 ఓటములతో సతమతమవుతోంది. అయితే సీఎస్కే తరువాతి మ్యాచ్ సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) ఏప్రిల్ 18న జరగనుంది. అయినా కూడా ఏప్రిల్ 23న ముంబై ఇండియన్స్‌తో జరిగే మ్యాచ్‌లో ఆడనున్నాడని తెలుస్తోంది. ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ప్రచురించిన ఒక నివేదిక ప్రకారం.. సీఎస్కే వర్గాల నుంచి వచ్చిన సమాచారం ప్రకారం ధోనీ పూర్తి ఫిట్‌నెస్‌కు దగ్గరగా ఉన్నాడు. 2011 వన్డే ప్రపంచ కప్ టైటిల్‌ను భారత్‌కు అందించిన వాంఖడే మైదానంలో జట్టులోకి తిరిగి వచ్చే అవకాశం ఉంది. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ సారథ్యంలో ఐదు




మ్యాచ్‌లలో రెండు విజయాలతో సీఎస్కే ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఎనిమిదో స్థానంలో ఉంది. ఇటీవలే కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్)తో మ్యాచ్‌కు ముందు, ధోనీ సీఎస్కే బ్యాటింగ్ కోచ్ మైఖేల్ హస్సీతో కలిసి శిక్షణ తీసుకున్నాడు. కానీ, అతను మైదానంలోకి రాలేదు. అదే విధంగా స్పిన్నర్ నూర్ అహ్మద్‌తో కలిసి ప్రాక్టీస్ చేస్తూ కనిపించాడు. మహేంద్ర సింగ్ ధోనీ చివరిసారిగా ఏప్రిల్ 20, 2025న వాంఖడే స్టేడియంలో ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సీఎస్కే తరపున ఆడాడు. ఆ మ్యాచ్‌లో అతను ఆరు బంతుల్లో 4 పరుగులు చేశాడు. ఈ సీజన్‌లో ధోనీ లేకపోవడంతో.. సంజు సామ్సన్ సీఎస్కే తరఫున వికెట్ కీపర్-బ్యాటర్ గా ఉన్నాడు. ధోనీ తిరిగి వచ్చిన తర్వాత, శాంసన్ స్పెషలిస్ట్ బ్యాటర్‌గా ఆడతాడని, ధోనీ వికెట్ కీపింగ్ బాధ్యతలు చేపడతాడని భావిస్తున్నారు. అంతేకాకుండా మాజీ సీఎస్‌కే కెప్టెన్‌ను కేవలం బ్యాటింగ్ కోసమే బరిలోకి దించే ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఉపయోగించుకునే అవకాశం కూడా ఉంది.

## చెన్నై సూపర్ కింగ్స్‌కు భారీ ఎదురుదెబ్బ

### పేసర్ ఖలీల్ అహ్మద్ టోర్నీ నుంచి ఔట్

వరుసగా రెండు విజయాలతో ఇప్పుడిప్పుడే ట్రాక్?లో పడ్డ చెన్నై సూపర్ కింగ్స్??కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. సీనియర్ ప్లేయర్ మహేంద్రసింగ్ ధోనీ రాకముందే ఆ జట్టు స్టార్ పేసర్ ఖలీల్ అహ్మద్ గాయం కారణంగా టోర్నీ మొత్తానికి దూరమయ్యాడు. రీసెంట్?గా కోల్?కతా నైట్?రైడర్స్?తో జరిగిన మ్యాచ్?లో ఖలీల్ గాయపడ్డాడు. అతడు పూర్తిగా కోలుకోవడానికి 10- 12 వారాలు పట్టొచ్చని తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఖలీల్ టోర్నీకి దూరం అయ్యాడు. ప్రస్తుతం సీఎస్కే జట్టు పేస్ భారాన్ని మోస్తున్న ఖలీల్ అహ్మద్ రీసెంట్?గా కేకేఆర్?తో మ్యాచ్?లో గాయపడ్డాడు. ఈ మ్యాచ్‌లో కేకేఆర్ ఇన్నింగ్స్? 17వ ఓవర్ బౌలింగ్ చేస్తున్నప్పుడు ఖలీల్ అహ్మద్ గాయపడ్డాడు. తన కుడి కాలి తుంటి భాగంలో నొప్పితో విలవిల్లాడిపోయాడు. ఫిజియోలు వచ్చి చూసినా, మళ్లీ బౌలింగ్ చేయలేకపోయాడు. దీంతో ఆ ఓవర్?లో ఒక బంతి మిగిలి ఉండగానే మైదానం వీడాడు. అప్పటికి ఖలీల్ 3.5 ఓవర్లలో 24 పరుగులిచ్చి 1 వికెట్ పడగొట్టాడు. ముఖ్యంగా పవర్ ప్లేలో బౌలింగ్ చేయడంలో ఖలీల్ స్పెషాలిటీ. అయితే ఈ గాయం నుంచి కోలుకోవడానికి అతడికి 10 నుంచి 12 వారాల సమయం పడుతుందని తెలుస్తోంది. దీంతో అతడు లీగ్?కు దూరమైనట్లు మేనేజ్?మెంట్ వెల్లడించింది. అయితే ఖలీల్ స్థానంలో రిప్లేస్?మెంట్?గా ఎవరిని తీసుకుంటారనేది సీఎస్కే ఇంకా వెల్లడించలేదు. 2026లో ఇప్పటివరకు జరిగిన ఐదు మ్యాచ్‌లలోనూ ఖలీల్ అహ్మద్ చెన్నై తరపున ప్రాతినిధ్యం వహించాడు. ఈ ఐదు మ్యాచ్‌ల్లో బరిలోకి దిగిన అతను సగటున 73 పరుగులిచ్చి రెండు వికెట్లు పడగొట్టాడు. అతని ఎకానమీ రేటు 8.67గా ఉంది. గతేడాది మనీవేలానికి ముందే, చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఖలీల్ అహ్మద్‌ను రూ.4.8 కోట్లకు రిటైన్ చేసుకుంది. అతని గైర్హాజరీలో సీఎస్కే పేస్ బౌలింగ్ బాధ్యత ఇప్పుడు గుర్జప్‌నీత్ సింగ్, అన్షుల్ కాంబోజ్, జెమీ ఓవర్‌టన్‌పై పడుతుంది! కాగా, సీఎస్కే తమ తదుపరి మ్యాచ్ ఏప్రిల్ 18న సన్?రైజర్స్ హైదరాబాద్?తో ఆడనుంది. తొలుత హ్యాట్రిక్ ఓటముల తర్వాత ఇప్పుడు వరుసగా రెండు విజయాలు నమోదు చేసి ఊపుమీదున్న సీఎస్కేకు ఖలీల్ దూరమవ్వడం కోలుకోలేని దెబ్బ! కాగా, 2018లో ఖలీల్ ఐపీఎల్? అరంగేట్రం చేశాడు. తొలి సీజన్?లో సన్?రైజర్స్ హైదరాబాద్ తరఫున ప్రాతినిధ్యం వహించాడు. ఆ లీగ్?లో ఒకే మ్యాచ్?లో ఆడే అవకాశం వచ్చింది. ఆ తర్వాత 2019లో 19 వికెట్లు పడగొట్టి సత్తా చాటాడు. తర్వాత ఢిల్లీ క్యాపిటల్స్?కు ఆడాడు. ఇక గతేడాది చెన్నై తరపున బరిలో దిగిన అతడు 15 వికెట్లు నేలకూల్చాడు. ఇక ఖలీల్ ఇప్పటిదాకా ఐపీఎల్?లో 76 మ్యాచ్?లు ఆడాడు. ఇందులో 91




వికెట్లు పడగొట్టాడు. ముంబయి ఇండియన్స్ జట్టునూ ఆటగాళ్ల గాయాలు వేధిస్తున్నాయి. ఇటీవల గాయం కారణంగా అథర్వ అంకోలేకర్ జట్టుకు దూరమయ్యాడు. అయితే అతడి స్థానంలో యువ ప్లేయర్ క్రిష్ భగత్?ను జట్టులోకి తీసుకున్నారు. పంజాబ్?కు చెందిన క్రిష్ భగత్?ను ముంబయి బేస్ ప్రైజ్? రూ.30 లక్షలకు దక్కించుకుంది. అతడు లోయార్డర్?లో బ్యాటింగ్ చేయగలడు. ఇక రీసెంట్?గా ఆర్సీబీతో మ్యాచ్?లో సీనియర్ బ్యాటర్ రోహిత్ శర్మ గాయపడ్డాడు. అతడు గురువారం పంజాబ్?తో జరగనున్న మ్యాచ్?లో దిగేది అనుమానంగా మారింగి.

Edited, Published and Owned by Baddala LaKshmi Narayana, and Printed at BADDAL Publications, #B.No.28/07, R.G.K. Apartments, Bellary Road, Kurnool - 518 003. A.P.
Editor Baddala Lakshmi Narayana, Redg. No. APTEL/2011/40367. chattamnews@gmail.com. baddalpublications@gmail.com. Cell: 916000 3999 / 4999 / 5999